

పోటీల ప్రారంభం సందర్భంగా
క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న కోచ్‌లు, విద్యార్థులు

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



సిద్దిపేట

20

మంగళవారం 22 ఆగస్టు 2017

ఆరంభ వేడుక
అదిరింది

- వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో ఘనంగా ప్రారంభమైన క్లస్టర్ లెవెల్ బాల్‌గేమ్స్
- పాల్గొన్న రాష్ట్రంలోని వివిధ నవోదయ విద్యాలయాల విద్యార్థులు
- ముఖ్య అతిథిగా హాజరైన నవోదయ విద్యాలయాల సమితి మాజీ డిప్యూటీ కమిషనర్ శరగోపన్

▶ సెంటర్ స్ప్రెడ్‌లో



కార్యక్రమంలో మాట్లాడుతున్న శరగోపన్

కళ్లు తెరవవలే
బోర్లు మాయలే



బెజ్జంకి మండల కేంద్రంలో
ప్రమాదకరంగా బోరు

రంగారెడ్డి జిల్లాలో బోరుబావిలో సజీవ సమాధి అయిన చిన్నారి జ్ఞాపకాలు ఇంకా చెరిగిపోనేలేదు. వినుకొండలో మృత్యుకుహరంలో 4 గంటల పాటు నరకయాతన అనుభవించిన పసివాడి ఆర్తనాదాలను మరువనేలేదు. ఎన్నో విషాదాలను మిగులుస్తున్నా బోరు గుంతలపై మాత్రం నిర్లక్ష్యాన్ని మాత్రం వీడటం లేదు. జిల్లాలో పలుచోట్ల నోళ్లు తెరిచిన బోర్లను మూసివేయడంలో ఇంకా నిర్లక్ష్యం వహించడం ఒకింత ఆందోళనను కలిగిస్తోంది.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట

జనావాసాల్లో నోరు తెరిచిన బోరుబావులు

- మృత్యు కుహరాల్లా మారిన వైనం
- ప్రమాదం పొంచి ఉన్నా, అదే తీరు
- ఘటనలు జరిగినప్పుడే హడావుడి
- ఆ తర్వాత షరామామూలే

5

వర్గల్ మండల కేంద్రంలో
జనావాసాల్లో తెరిచి ఉన్న బోరు



మరుగునపడిన
మనటీవీ

- నిర్వహణ గాలికి
- సదరు సంస్థ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోని వైనం
- కరువైన ప్రచారం
- ఆదరణ లేని పథకం

వివరాలు 4లో..



నిరుపయోగంగా ఉన్న 'మన టీవీ'

భూసేకరణను
వేగవంతం చేయండి

- త్వరలోనే స్థిరాస్తులు, అసైన్డ్ భూముల నష్టపరిహారం చెల్లిస్తాం
- అధికారులకు కలెక్టర్ వెంకట్రామారెడ్డి ఆదేశం

4



గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి

ఇంటర్వ్యూ

హరితహారానికే
ప్రాధాన్యం



● మొక్కల పరిరక్షణకు గ్రీన్ బ్రిగేడ్ కమిటీలు ● ఎంపీడీవో జయలక్ష్మి

కంది : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన హరిత హారం కార్యక్రమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్టు మండల అభివృద్ధి అధికారిణి ఎస్పీ జయలక్ష్మి తెలిపారు. ఆంధ్రజ్యోతితో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు.

హరితహార కార్యక్రమం కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

పచ్చదనానికి ప్రాధాన్యతనిస్తున్నాం. హరితహారం ద్వారా కంది, సంగారెడ్డి మండలాల్లో 70శాతం మొక్కలు నాటాం. వాటి పరిరక్షణ కోసం గ్రీన్ బ్రిగేడ్ కమిటీలను గ్రామాల వారీగా ఎంపిక చేశాం.

30శాతం మొక్కలు ఆలస్యంగా నాటేందుకు కారణాలు ఏమిటి?

ఇక మిగిలిన 30శాతం నాటే మొక్కల్లో ఈత మొక్కలు నాటాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. గ్రామాల్లో ఉన్న ప్రధాన రోడ్లకు ఇరువైపుల ఈత మొక్కలు నాటించాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. వరుస వానల వల్ల ఈ కార్యక్రమం ఆలస్యమైంది. త్వరలోనే పూర్తి చేస్తాం. ముఖ్యంగా చెరువు గట్లపై మొక్కలు నాటేందుకు ప్రాధాన్యం ఇస్తున్నాం.

గ్రీన్ బ్రిగేడ్ కమిటీ సభ్యుల ప్రధాన విధి ఏమిటి

మొక్కలను సంరక్షించేందుకు గ్రీన్‌బ్రిగేడ్ కమిటీసభ్యులు పని చేస్తారు. ఒక గ్రామానికి 50మంది సభ్యులతో కమిటీ కొనసాగుతుంది.

హరితహారంలో ఏ రకం మొక్కలు ఎక్కువగా నాటుతున్నారు ?

మూడో విడతలో రెండు మండలాల వారీగా లక్ష మొక్కలు నాటాలనేది లక్ష్యం . ఇందులో టేకు, జామ, ఖర్జురా, మెయిందీ, మామిడి వివిధ పూల మొక్కలు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. మున్సిపల్, పోలీసు, ఎక్సైజ్, జైలు, రెవెన్యూ, పాఠశాలలు, పంచాయతీ తదితర శాఖలకు కూడా మేము మొక్కలు సరఫరా చేశాం. గృహ ఉపయోగాల నిమిత్తం మామిడి మొక్కలను పంపిణీ చేశాం.

కల్యాణ వేంకటేశ్వరుడిని కొలిస్తే..
కోరికలు తీరినట్టే!




● యతిరాజు, పూజారి

కొండాపూర్ : మండల పరిధిలోని తేర్పోల్‌లో వెయ్యి సంవత్సరాల క్రితం ఆలయం నిర్మించిన కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రత్యేకత ఉంది. ఇక్కడ కోరికలు కోరుకుంటే స్వామివారు ఇట్టే తీరుస్తాడని గ్రామస్థుల నమ్మకం. పూర్వం ఈ ఊరిలో బంగారు రథం ఉండేది. ద్రవిడ భాషలో రథాన్ని తేర్ అనే వారు అందువల్లనే ఈ ఊరికి తేర్పోల్ అనే పేరు వచ్చింది. ఇక మొగలుల పరిపాలనలో ఈ ఆలయం ధ్వంసమైంది. గ్రామస్థులంతా కలిసి ఆలయాన్ని పునర్ నిర్మించారు. ఏడు సంవత్సరాల నుంచి కల్యాణ వేంకటేశ్వర స్వామికి నిత్యపూజలు, సామూహిక వ్రతాలు సాగుతున్నాయి. ఆలయంలో గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారు ప్రతి శనివారం, మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

బీసీ, ఓబీసీలకు అన్ని రంగాల్లో
ప్రాతినిధ్యం కల్పించాలి

● తాటిపల్లి పాండు, కేంద్ర, ప్రభుత్వ రంగ సంస్థల ఓబీసీ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు



కంది : రాష్ట్ర, దేశ జనాభాల్లో ఓబీసీ/బీసీలు 52శాతానికి పైగా ఉన్నారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో 20శాతం కూడా ప్రాతినిధ్యం లేదు. 5శాతం ఉన్న ఉన్నత కులాల 80శాతం ఆక్రమించాయి. స్వాతంత్ర్యం పొంది 70ఏళ్లు గడిచినా బీసీలు అనేక రంగాల్లో ఇంకా వెనుకబడి ఉండాల్సి వస్తోంది. జనాభా ప్రకారం చట్ట సభలైన అసెంబ్లీ, పార్లమెంట్లలో అన్ని స్థానిక సంస్థల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలి. ఎస్సీ, ఎస్టీల మాదిరిగా ఓబీసీ/బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు ఇవ్వాలి. నిరుద్యోగ బీసీలకు పరిశ్రమల ఏర్పాటుకు రూ.5కోట్ల వరకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలి.

భూములకు ఉండాల్సిన రికార్డులివే!

సదాశివపేట : భూములు ఉన్న ప్రతి రైతు, పట్టాదారు తప్పనిసరిగా భూమి రికార్డుల గురించి తెలుసుకోవాలి. భూముల వివరాలు ఆయా రికార్డుల్లో నమోదై ఉండాలి. వ్యక్తిగత హక్కు పత్రాలు ఉండి, భూమి స్వాధీనంలో ఉన్నప్పుడు మాత్రమే భూమిపై హక్కుకు పూర్తి భద్రత ఉంటుంది.



ఆయా భూములకు సంబంధించి రెవెన్యూ కార్యాలయాల్లో ఉండే రికార్డులివే

భూమి రకం	సంక్రమించిన విధానం	ఉండవలసిన రికార్డులు
1. పట్టాభూమి	కొనుగోలు	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే) గ్రామ లెక్క నెం-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బీ రిజిష్టర్, గ్రామ లెక్క నెం-3, గ్రామ లెక్క నెం-4 రిజిష్టర్డ్ సేల్ డీడ్, ఫారం 13బీ సర్టిఫికెట్, (తెల్ల కాగితంపై కొనుగోలు చేసినట్లయితే).
2. పట్టాభూమి	అసైన్‌మెంట్	పట్టాభూమి అసైన్డ్ చేసే అవకాశం లేదు.
3. పట్టాభూమి	ఆక్రమణ	ఆక్రమణ చేస్తే కేసవుతుంది.
4. పట్టాభూమి	కౌలు	గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బీ రిజిష్టరు, గ్రామ లెక్క-3, 38ఈ సర్టిఫికెట్, (రక్షిత కౌలుదారు సర్టిఫికెట్), పట్టాదారుపాసు పుస్తకం.
5. పట్టాభూమి	కుదువ-తనఖా	గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బీ రిజిష్టరు గ్రామ లెక్క-3, పట్టాదారు పాసుపుస్తకం.
6. ప్రభుత్వ భూమి	అసైన్‌మెంట్	గ్రామ లెక్క-1, గ్రామ లెక్క-2, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్ ఎఫ్ఎంబీ లేదా టిప్పన్, (సబ్ డివిజన్ఉన్నప్పుడుమాత్రమే), 1బి రిజిష్టర్, పీపీబీ, టీడీ అసైన్డ్‌మెంట్ రిజిష్టరు, అసైన్డ్ పట్టా.
7. ప్రభుత్వ భూమి	ఆక్రమణ	గ్రామ లెక్క-4సీ, గ్రామ లెక్క-3.
8. ఈనాం భూములు	పట్టాపొందిన ఈనాం భూములు	గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ఫారం-1, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, ఓఆర్సీ సర్టిఫికెట్, సేత్వార్, ఎఫ్ఎంబీ, టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నపుడు మాత్రమే), పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్.
9. ఈనాం భూములు	పట్టా పొందని ఈనాం భూములు	గ్రామ లెక్క-3, ఈనాం ఫెయిర్ రిజిష్టర్.
10. సీలింగ్ భూములు	వారసత్వం	కుదరదు.
11. సీలింగ్ భూములు	ఆక్రమణ	ప్రభుత్వభూమి ఆక్రమణ పరిధిలోకి వస్తాయి.
12. అటవీ భూములు	2005 డిసెంబర్ 13 ముందు ఆక్రమణ	ఎఫ్ఆర్సీ రిజిష్టర్, అటవీ హక్కుల రిజిష్టరు, అటవీ హక్కు పత్రం.
13. అటవీ భూములు	2005 డిసెంబర్ 13 తరువాత ఆక్రమణ	అటవీ చట్టం 1986 ప్రకారం అటవీభూమి ఆక్రమణ నేరం.
14. దేవాదాయ భూములు	కౌలు	ఎండోమెంట్ రిజిష్టర్, గ్రామ లెక్క-3.
15. దేవాదాయ భూములు	కొనుగోలు	ఈ భూముల కొనుగోలు హైకోర్టు అనుమతితో జరగాలి. కొనుగోలు చేశాక ఇవి పట్టా భూములగా మారుతాయి. పట్టా భూముల రిజిష్టరులో ఈ వివరాలు నమోదు చేస్తారు.
16. దేవాదాయ భూములు	ఆక్రమణ	ఆక్రమిస్తే కేసవుతుంది.
17. పట్టాభూమి	వారసత్వం	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే) గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బి రిజిష్టరు, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, గ్రామ లెక్క-9, పీపీబీ లేదా టీడీ.
18. పట్టాభూమి	స్త్రీ ధనం-పసుపు కుంకుమ	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ఆర్ ఫారం-1, 1బి రిజిష్టరు, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, గ్రామ లెక్క-9, పట్టాదారు పాసుపుస్తకం.
19. పట్టాభూమి	దానం	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే) గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బి రిజిష్టరు, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, గ్రామ లెక్క-9, రిజిష్టరు దాన పట్టా, పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్.


రెయిలింగ్ లేని మత్తడి కట్ట, ఇన్‌సెట్లో ప్రమాదకరంగా ఉన్న మత్తడి

ఆదమరిస్తే అంతే!

• తపాస్‌పల్లి రిజర్వాయర్ మత్తడి కట్టపై కూలిన రెయిలింగ్

• పట్టించుకోని అధికారులు • పొంచిఉన్న ప్రాణాపాయం

చేర్యాల: కొమురవెల్లి మండలంలోని తపాస్‌పల్లి రిజర్వాయర్ మత్తడికట్టపై ఏర్పాటుచేసిన ఇనుప రెయిలింగ్ కూలిపోవడంతో ఏమాత్రం ఆదమరిచినా పర్యాటకులు ప్రాణాలు కోల్పోవలసిన పరిస్థితి నెలకొంది. కోట్లాది రూపాయలు వెచ్చించి రిజర్వాయర్‌తో పాటు మత్తడికట్టను నిర్మించినా, రెయిలింగ్ ఏర్పాటులో నాసిరకం ఇనుము వినియోగించడంతో కొన్నాళ్లకే నామరూపాల్లేకుండా పోయింది. ప్రస్తుతం రిజర్వాయర్‌లోకి నీటిని పంపింగ్ చేస్తున్నందున సుదూర ప్రాంతాల నుంచి పర్యాటకులు వస్తున్నారు. అంతేకాకుండా పలువురు ఈతకొడుతూ అలసట తీర్చుకుంటున్నారు. కాగా నీటిమట్టం చూసేటప్పుడు, సెల్ఫీలు దిగేటప్పుడు కాస్తంత వెనకడుగువేసినా నీళ్లలో పడి మృత్యువాత పడాల్సిన పరిస్థితి నెలకొంది. రిజర్వాయర్ భారీగా లోతు ఉండడంతో గతంలో స్నానం చేయడానికి దిగి మృత్యువాత పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. కానీ మత్తడి కట్ట కిరువైపులా ఉన్న రెయిలింగ్‌కు మరమ్మతులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సమీపంలోనే కొమురవెల్లి మల్లన్న, కొండపోచమ్మ ఆలయాలున్నందున అక్కడికి వచ్చిన భక్తులు కాలక్షేపం కోసం రిజార్వాయర్‌కు తరలివస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ రిజర్వాయర్‌ను మల్లన్నసాగర్‌కు అనుసంధానం చేయనున్నందున నీటినిల్వ పెరిగే అవకాశం ఉంది. రెయిలింగ్ పునర్నిర్మించాలని పర్యాటకులు కోరుతున్నారు.

నేడు వికలాంగుల గుర్తింపు శిబిరం

సిద్ధిపేట రూరల్: స్థానిక సిద్దిపేట జిల్లా ఆస్పత్రిలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వికలాంగుల గుర్తింపు శిబిరం నిర్వహిస్తామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేశ్‌బాబు తెలిపారు. ఈ శిబిరానికి సంబంధిత మండల పరిషత్, నగర పంచాయతీ, మున్సిపాలిటీల్లో నమోదు చేసుకున్న రశీదు, ఆధార్‌కార్డుతో రావాలని తెలిపారు. ఇదివరకు వికలాంగుల గుర్తింపు శిబిరానికి హాజరై తిరస్కరించిన దరఖాస్తుదారులు ఈ శిబిరానికి రాకూడదని ఆయన తెలిపారు.

గ్రంథాలయంలో విద్యాఛానెల్ ప్రారంభం


ఛానల్ ప్రారంభిస్తున్న శంకర్

గజ్వేల్‌అర్బన్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీసాట్(విద్య) ఛానెల్‌ను మొదటిసారిగా పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో సోమవారం జీపీఎస్పీ కమిషనర్ శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలు, అన్ని తరగతుల అంశాలు ఈ టీసాట్ విద్యాఛానెల్లో ప్రసారమవుతుండడంతో విద్యార్థులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వసుంధర, లైబ్రేరియన్ తిరుపతిరెడ్డి, నివాస్, సిబ్బంది సబిత, పాఠకులు రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ వృత్తి విలువైనది: ఏసీపీ


వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న ఏసీపీ నర్సింహారెడ్డి

సిద్ధిపేట రూరల్: పాత జ్ఞాపకాలను భవిష్యత్తు తరాలకు అందించేది ఫొటోగ్రఫీ అని సిద్దిపేట ఏసీపీ నర్సింహారెడ్డి అన్నారు. 178వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక పటేల్ గార్డెన్‌లో సిద్దిపేట ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రఫీ వృత్తి చాలా విలువైనదన్నారు. అనంతరం ఏసీపీ చేతుల మీదుగా ఫొటో, వీడియోగ్రాఫర్లకు ఐడీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

• నిలిచిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం

• నాలుగు నెలలు గడిచినా పునాదులకే పరిమితం

• తుప్పు పడుతున్న స్టీల్ పునాదుల్లో నిలిచిన వర్షపు నీరు

• ఇసుక లేక పనులు ప్రారంభించడం లేదంటున్న కాంట్రాక్టర్

హుస్నాబాద్: డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం సూచిస్తున్నా హుస్నాబాద్ నగరపంచాయతీలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే పనులు నిలిచిపోయాయనే ఆరోపణలు వస్తున్నాయి. నిర్మాణం కోసం కొనుగోలు చేసిన స్టీల్ తుప్పుపట్టి పోతున్నది. పునాదుల్లో వర్షపు నీరు నిలిచి పిచ్చిమొక్కలు మొలిచాయి. 2015 సంవత్సరంలో నియోజకవర్గానికి 400 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు కాగా హుస్నాబాద్ నగరపంచాయతీకి 160 ఇళ్లు కేటాయించారు. అప్పటినుంచి నిర్మాణానికి స్థలం లేక పనులు చేపట్టలేదు. తదనంతరం హుస్నాబాద్‌కు రెండు కిలోమీటర్ల దూరంలో 87 సర్వేనెంబర్‌లోని ఏడెకరాల స్థలాన్ని ఎంపిక చేశారు. 8-2-2017న భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పనులకు శంకుస్థాపన చేశారు. రెండు నెలల అనంతరం ఫొలోమి ఇన్‌ఫ్రా కంపెనీ పనులు చేపట్టింది. జీప్లస్2 పద్ధతిన ఒక ఇంటికి రూ. 5.30లక్షల చొప్పున అంచనా వ్యయంతో నిర్మాణాలు చేపట్టారు. కార్మికులకు గుడారాలు వేయించారు. విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించారు. సుమారు వంద టన్నుల స్టీలు, 900 సిమెంట్ బస్తాలు కొనుగోలు చేశారు. పునాదులు కూడా తీశారు. కానీ నెల రోజులకే పనులు నిలిచిపోయాయి. నిర్మాణ స్థలానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా మెటీరియల్ తీసుకెళ్లడానికి కూడా వీలు లేకుండా మారింది. ఇసుక కొరతతో పనులు నిలిచిపోయాయని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. క్వారీలనుంచి ఇసుక తీసుకెళ్లడానికి


తుప్పు పట్టి పోతున్న స్టీలు


పునాదుల్లో నిలచిన నీరు

అనుమతి ఇవ్వలేదు. దగ్గరలోని పొట్లపల్లి, బస్వాపూర్ వాగుల వద్ద ఇసుక ఉన్నా అక్కడినుంచి తీసుకెళ్లడానికి ఆ గ్రామాల ప్రజలు నిరాకరిస్తున్నారు. దీంతో ఇసుక లేక మూడు నెలల నుంచి పనులు నిలిచిపోయాయని కాంట్రాక్టర్ పేర్కొంటున్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు దాదాపు 100 టిప్పర్ల ఇసుక అవసరముంటుందని తెలిపారు. 160 ఇళ్లను తొమ్మిది నెలల్లో పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటికే నాలుగు నెలలు గడిచిపోయాయి. హుస్నాబాద్ పట్టణానికి మరో 400 ఇళ్లు మంజూరవుతున్నాయి. అవి కూడా ఇక్కడే నిర్మించనున్నారు. వీటి పనుల్లోనే జాప్యం నెలకొంటే 400ఇళ్లు ఇంకెప్పుడు నిర్మిస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా అధికారులు డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయించేందుకు కృషి చేయాలని కోరుతున్నారు.

మట్టి వినాయకులనే పూజిద్దాం

• ఎన్‌జీసీ ప్రోగ్రాం ఆఫీసర్ సౌమ్య

సిద్ధిపేట రూరల్: మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని నేషనల్ గ్రీన్ కోర్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు సౌమ్య అన్నారు. బంకమట్టితో వినాయక విగ్రహాల తయారీపై సోమవారం సిద్దిపేట నూతన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వివిధ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ చెరువులోని బంకమట్టిని తెచ్చి వినాయకుని విగ్రహం తయారు చేసి పూజిస్తేనే నిజమైన భక్తులమవుతామని చెప్పారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో(పీవోపీ) రూపొందించిన విగ్రహాల వల్ల చెరువులు కాలుష్యంగా మారుతున్నాయని తెలిపారు. మట్టితో వినాయకుల ప్రతిమలు తయారు చేయడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని సూచించారు. చెరువులోని బంకమట్టిని తీయడం వల్ల చెరువు పూడికతీత జరుగుతుందని, కురిసిన వర్షపు నీరు చెరువుల గుంతల్లో నిల్వ ఉంటాయన్నారు. దాని వల్ల బోరు బావుల్లో నీటి శాతం పెరుగుతుందని



మట్టితో వినాయక విగ్రహాలు తయారు చేస్తున్న విద్యార్థులు, విద్యార్థులు చేసిన మట్టి విగ్రహం


మట్టి ప్రతిమల తయారును వివరిస్తున్న సౌమ్య

సూచించారు. విగ్రహాల వద్ద పూజ చేయడానికి వినియోగించే 21 రకాల పత్రాల(ఆకులు) మండపం వద్ద కాలుష్యాన్ని నియంత్రిస్తాయని ఆమె తెలిపారు. విగ్రహాన్ని, ఆకులను చెరువులో నిమజ్జనం చేసినప్పుడు అక్కడ కూడా కాలుష్యం నియంత్రించబడుతుందన్నారు. సంప్రదాయాలను పాటించడంలో నేటి యువత పెడదారిపడుతోందని అందులో విద్యావంతులే అధికంగా ఉన్నారని తెలిపారు. నేటి విద్యార్థులు భవిష్యత్తులో పీవోపీ ద్వారా రుపొందించిన వినాయక ప్రతిమలను పూజించబోమని ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొని మట్టితో ప్రతిమలు చేసిన విద్యార్థులకు ఎన్‌జీసీ ధ్రువీకరణ పత్రం అందించారు. కార్యక్రమంలో ఎన్‌జీసీ కో ఆర్డీటనేర్ భాస్కర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నేలకూలిన పాఠశాల పైకప్పు

• ఉపాధ్యాయురాలికి స్వల్పగాయం

• భయంతో పరుగెత్తిన విద్యార్థులు

చేర్యాల: శిథిలావస్థలో ఉన్న చేర్యాల మండలం వీరన్నపేట జడ్పీఎస్ఎస్ పాఠశాల తరగతిగది పైకప్పు సోమవారం నేలకూలడంతో ఓ ఉపాధ్యాయురాలికి స్వల్పగాయాలవగా, విద్యార్థులు భయంతో పరుగెత్తారు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో చిన్నపాటి వర్షం కురిసినా ఊరుస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలతో ఉదయం తరగతిగది పైకప్పు నేలకూలింది. గది నుంచి మరో తరగతికి వెళ్తున్న ఉపాధ్యాయు రాలు కేదారీశ్వరికి స్వల్పగాయమైంది. కొద్దిసేపటికే వరండా పైకప్పు కూడా కూలడంతో విద్యార్థులు భయంతో ప్రాణాలరచేతిలో పెట్టుకుని పరుగుతీశారు. పాఠశాల నూతన భవన నిర్మాణం చేపట్టినా అర్ధాంతరంగా పనులను నిలిపివేసి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. దీంతో శిథిల భవనంలోనే


కూలిన వరండా పైకప్పు

విద్యాభ్యాసం కొనసాగిస్తుండడం ప్రాణ సంకటంగా మారింది. రానున్న రోజుల్లో ఎటువంటి దుర్ఘటన జరగకముందే నూతన భవన నిర్మాణం పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని, లేనియెడల పాఠశాలకు తమ పిల్లలను పంపించ బోమని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.



గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

రైతు సమస్యలు పట్టించుకోని సీఎం కేసీఆర్‌కు అవార్డా?

- స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలి
- తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్‌అర్బన్: సీఎం కేసీఆర్ రైతులపై చిత్తశుద్ధి ఉంటే స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో రైతాంగం నిర్లక్ష్యం నీడలో మగ్గుతుందన్నారు. రైతుల సమస్యలు పట్టించుకోని సీఎం కేసీఆర్‌కు అగ్రికల్చర్ లీడర్ షిప్ అవార్డు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీకి తెలంగాణలో కేసీఆర్‌తో, ఆంధ్రాలో జగన్‌తో పొత్తుపెట్టుకునే ఆలోచన ఉందని, ఈ క్రమంలో అవార్డును అందజేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే రెండోస్థానంలో ఉందన్నారు. రైతులు రుణమాఫీ కాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట టీడీపీ నాయకులు పరచూరి రాజు, చింత శ్రీనివాస్, రఘుపతిరెడ్డి, పురం రవి, మథీన్, కైలాస మహిపాల్, పేపర్ శ్రీనివాస్, మోచీ ప్రభాకర్, హనుమంతరెడ్డి తదితరున్నారు.



కొండపాకలో కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

కొండపాక : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నిరసన తెలియజేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.తిరుపతిరెడ్డి సీపీఎస్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. నూతనపెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కొండపాకలో కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం విలేకరులతోమాట్లాడారు. సెప్టెంబర్ 1న సీపీఎస్ ఉద్యోగులంతా సామూహిక సెలవుపెట్టి సిద్దిపేట కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు తరలిరావాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఉమ్మడి సర్వీసు రూల్స్‌ననుసరించి బదిలీలు, పదోన్నతులు కల్పించాలన్నారు. రూ.398 వేతనంపై పనిచేసిన ఉపాధ్యాయులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలకు సంఖ్యతో నిమిత్తం లేకుండా తెలుగు, హిందీ, పీడీ పోస్టులను మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి , మండల అధ్యక్ష, కార్యదర్శులు విజయేందర్‌రెడ్డి, సత్యకృష్ణ, జానకి రాములు, రాజశ్రీ, అనిత, నిర్మల, గీత తదితరులు పాల్గొన్నారు.

'పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ ఇవ్వాలి'

కొండపాక : పిల్లలందరికీ మిజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ వేయించాలని స్టేట్ సర్వలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ముకుంద్ సూచించారు. రూబెల్లా టీకా కార్యక్రమంలో భాగంగా సోమవారం కుకునూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి కార్యక్రమాన్ని సమీక్షించారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడారు. అర్హులైన పిల్లలందరికి ఎంఆర్ టీకా వేసేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. వ్యాక్సిన్, సిరంజీలను పరిశీలించారు. కార్యక్రమ ప్రణాళిక నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఈవో లింగమూర్తి, డాక్టర్ కృష్ణారావు, సూపర్‌వైజర్ అండాలు, సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న డాక్టర్ ముకుంద్

భూసేకరణను వేగవంతం చేయండి

- త్వరలోనే స్థిరాస్తులు, అసైన్డ్ భూముల నష్టపరిహారం చెల్లిస్తాం
- అధికారులకు కలెక్టర్ వెంకట్రామారెడ్డి ఆదేశం

గజ్వేల్‌అర్బన్: కొండపోచమ్మ, మల్లన్నసాగర్ రిజర్వాయర్ల కాలువల నిర్మాణానికి భూసేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకట్రామారెడ్డి ఆదేశించారు. గజ్వేల్‌లోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం జాయింట్ కలెక్టర్ పద్మాకర్, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ కాలువల నిర్మాణం కోసం భూసేకరణ ప్రక్రియను ప్రారంభించి, వేగవంతం చేయాలని ఆదేశించారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రింగ్‌రోడ్డుతో పాటు రోడ్లకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. సమావేశంలో ఆర్డీవో విజయేందర్‌రెడ్డి, డీఎఫ్‌వో శ్రీధర్‌రావు, హార్టికల్చర్ డీడీ రామలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ రాజయ్య, ఆర్అండ్‌బీ ఈఈ బాల్‌నర్సయ్య తదితరులున్నారు.

స్థిరాస్తుల నష్టపరిహారాన్ని త్వరలోనే అందజేస్తాం

కొండపోచమ్మసాగర్ నిర్మాణంలో భాగంగా తానేదార్‌పల్లి, బైలంపూర్, మామిడ్యాల గ్రామాలకు చెందిన స్థిరాస్తులు, అసైన్డ్ భూముల విచారణ పూర్తయ్యిందని త్వరలోనే వాటికి సంబంధించిన నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేస్తామని కలెక్టర్ వెంకట్రామారెడ్డి అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో కొండపోచమ్మసాగర్ నిర్వాసితులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నష్టపరిహారం చెక్కులను త్వరలోనే అందజేస్తామన్నారు. మరో నెల రోజుల్లో భూసేకరణ ప్రక్రియను పూర్తిచేసి ప్రభుత్వానికి అప్పగిస్తామన్నారు. ఆయనవెంట ఆర్డీవో విజయేందర్‌రెడ్డి, డీఎఫ్‌వో శ్రీధర్‌రావు, ఎక్సైజ్ సీఐ ప్రభావతి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

శాంతి భద్రతల మధ్య పండుగలను నిర్వహించుకుందాం

- సిద్దిపేట ఏసీపీ నర్సింహారెడ్డి

గజ్వేల్‌అర్బన్: శాంతిభద్రతల నడుమ పండుగలను నిర్వహించుకొందామని సిద్దిపేట ఏసీపీ నర్సింహారెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలోని పీఎన్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విగ్రహ స్థాపనకు ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. మైక్ పర్మిషన్‌కు రూ.100 చలాన్‌ను చెల్లించి ఏసీపీ అనుమతి పొందాలని, వేదికను ఖాళీ స్థలంలో నిర్మించాలని సూచించారు. మైకును ఇష్టం వచ్చినట్లు వాడకూడదని నిబంధనల మేరలకు వినియోగించాలన్నారు. అక్రమ విద్యుత్‌ను సరఫరా చేయకూడదని విద్యుత్‌శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. విగ్రహాస్థాపన నుంచి నిమజ్జనం వరకు నిర్వహణ కమిటీలదే పూర్తి భాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కమిటీ సభ్యులు రాత్రివేళలో మండపం వద్దనే నిద్రించాలన్నారు. సమావేశంలో సీఐ సతీష్, జీపీఎస్పీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వైస్‌చైర్‌పర్సన్ అరుణ, కమీషనర్ శంకర్, సదర్ హైదర్‌ఏక్బాల్,నాయకులు నారాయణరెడ్డి, నరేశ్ తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ నర్సింహారెడ్డి

23లోగా ఆధార్ లింకేజీని పూర్తిచేయాలి

- జిల్లా విద్యాధికారి కృష్ణారెడ్డి

గజ్వేల్‌అర్బన్: ఈనెల 23లోగా విద్యార్థుల ఆధార్ అనుసంధాన ప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా విద్యాధికారి కృష్ణారెడ్డి సూచించారు. గజ్వేల్‌లోని మోడల్ స్కూల్‌లో సోమవారం మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులతో 'చైల్డ్ఇన్ఫో'పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల వివరాలకు ఆన్‌లైన్‌లో ఆధార్ అనుసం దాన ప్రక్రియను 23 లోగా వందశాతం ప్రక్రియను పూర్తిచేయాల న్నారు. ఆధార్ అనుసంధాన ప్రక్రియ పూర్తిచేయని పాఠశాలలను డిఫాల్డ్ లిస్ట్‌లోపెడతా మన్నారు. ఆయనవెంట ఎంఈవో సునీత, ప్రధానోపాధ్యాయులున్నారు.

కేజీబీవీలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన డీఈవో

గజ్వేల్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. భోజనం అందుతున్న విధానంపై విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. కిచెన్, కూరగాయలను ఆయన పరిశీలించారు. ఎంఈవో సునీత, ఎస్‌వో విజయలక్ష్మి తదితరులు ఆయన వెంట ఉన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో కృష్ణారెడ్డి

మరుగునపడిన మన టీవీ

- కరువైన ప్రచారం • ఆదరణ లేని పథకం

మర్కుక్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వాటి లాభాలు ప్రజలకు తెలిసేవిధంగా మండల పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన 'మన టీవీలు' నిరుపయోగంగా మారాయి. సాంకేతిక కారణాలతో 'మన టీవీలు' మూలనపడ్డాయి. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో తెలియడం లేదు. దీంతో ప్రభుత్వం ప్రచారం కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన టీవీలు ప్రస్తుతం ప్రచారానికి నమూనాలుగా మారాయి. ఇలా జిల్లాలో 80శాతానికి పైగా మండలాల్లో గోడలకే పరిమితమై ఎటువంటి ఉపయోగం లేకుండా దర్శనమిస్తున్నాయి.

ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాల గురించి అధికారులు ప్రజలకు వివరిస్తూ వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించడానికి ఏర్పాటు చేసిన 'మన టీవీలు' చిన్నపాటి మరమ్మతులకు నోచుకోలేక మూలనపడుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 46 మండల పరిషత్ కార్యాలయాల్లో ఈ టీవీలను ప్రభుత్వం రూ.లక్షల ప్రజాధనం వెచ్చించి మూడేళ్ల క్రితం సరఫరా చేసింది. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రసారాలు జరుగుతున్నా ఇవి మూలన పడిపోవడంతో ఈ కార్యక్రమాలను అధికారులు, సిబ్బంది వీక్షించలేక పోతున్నారు. మండలానికి ఒకటి చొప్పున అందజేసిన టీవీలుప్రస్తుతం గోడలకు వేలాడి దర్శనమిస్తున్నాయి.

అటకెక్కిన టీవీలు

2013-14లో జిల్లావ్యాప్తంగా 46 మండల పరిషత్ కార్యాలయాలకు టీవీలను మంజూరు చేశారు. ఓ ప్రైవేట్ సంస్థద్వారా వీటిని సరఫరా చేశారు. 2014లో ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రస్తుతం కనుమరుగైంది. తొలుత గ్రామీణులకు కొంత ఉపయోగపడినా ఆ తర్వాత అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిరుపయోగమయ్యాయి.

నిర్వహణ గాలికి

టీవీలను అమర్చిన తర్వాత ఇప్పటి వరకు వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో కార్యాలయాల్లో అలంకారప్రాయంగానే మారాయి. పలుచోట్ల అధికారులు సదరు సంస్థ దృష్టికి తీసుకెళ్లినా స్పం దించడం లేదు. ప్రభుత్వం వైపు నుంచి కూడా వీటిపై దృష్టి సారించకపోవడంతో నిర్వహణ లేకుండా పోయింది.

లక్షలు వృథా

టీవీల కోసం ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులు ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. సుమారు 18 నుంచి 20 వేల విలువ గల టీవీని ప్రతి మండలానికి సరఫరా చేశారు. ఈ లెక్కన ఉమ్మడి జిల్లాలో రూ. 8.28 లక్షల నుంచి రూ. 9.20లక్షలు ఖర్చు చేశారు. అధికారులకు ఈ మొత్తం తక్కువే అనిపించినా వీటి ప్రయోజనాలను పరిధిలోనికి తీసుకుంటే వీటి విలువ ఎంతో ముఖ్యమైనది.

ప్రయోజనాలు బోలెడు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు పథకాలు ప్రజలు తెలుసుకోవడం, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవడం, ప్రభుత్వ సంబంధ విషయాలను ఎప్పటికప్పుడు తెలియజేయడం కోసం వీటిని ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ కోసం వీటిని ఉపయోగించేవారు. విద్యా, ఐసీడీఎస్, ఉపాధిహామీ, వైద్య, వ్యవసాయ, ఇతర ప్రభుత్వ పథకాల అమలు, తదితర కార్యక్రమాలు వీటి ద్వారా ప్రసారమవుతాయి. ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం ప్రసారమవుతుంది. పథకాలను మన టీవీద్వారా చూస్తూ సందేహాలను చరవాణి ద్వారా అడిగి నివృత్తి చేసుకునే వెసలుబాటు కూడా ఉంటుంది.

సాంకేతిక లోపాలతో వినియోగంలో లేవు

-దిలీప్‌కుమార్, ములుగు మండల అభివృద్ధి అధికారి



సాంకేతిక సమస్యలతో ప్రస్తుతం టీవీలు వినియోగంలో లేవు. మరమ్మతులకు సంబంధించి ఎవరూ ముందుకు రాకపోవడంతో నిరుపయోగంగానే ఉన్నాయి. 'మన టీవీలు' కొన్నిరోజులు బాగానే నడిచాయి. మరమ్మతులకు సంబంధించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.



చికెన్‌తో భోజనం చేస్తున్న విద్యార్థులు

కస్తూర్బా విద్యార్థులకు
చికెన్‌తో భోజనం

- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన
- కలెక్టర్ వెంకట్రామారెడ్డి విచారణకు సూచన
- డీఈవో ఆదేశంతో ఎంఈవో రాములు పరిశీలన
- చికెన్ దొరకలేదని ప్రత్యేకాధికారి సల్మా వివరణ

చేర్యాల : "కస్తూర్బా విద్యార్థులకు ఆదివారమూ పప్పన్నమే" అనే శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందిం చారు. సోమవారం విద్యార్థులకు చికెన్‌తో భోజనం వడ్డించారు. కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారి సల్మా విధులపై నిర్లక్ష్యం వహిస్తూ రెండు, మూడు వారాలుగా ఆదివారం చికెన్ పెట్టడం లేదని విద్యార్థులు ఆవేదన చెందారు. ఈ విషయమై సోమవారం ప్రచురితమైన కథనానికి కలెక్టర్ కలెక్టర్ వెంకట్రామారెడ్డి విచారణ చేపట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి కృష్ణారెడ్డికి సూచించారు. డీఈవో కృష్ణారెడ్డి ఆదేశం మేరకు చేర్యాల ఎంఈవో జి.రాములు పాఠశాలను సందర్శించారు. చికెన్ వండించి విద్యార్థులకు వడ్డించారు. ప్రత్యేకాధికారి సల్మా విధుల నిర్వహణ తీరుపై విచారణ చేపట్టారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గైర్హాజరు, నిత్యం ప్రార్థన సమయంలో హాజరవుతున్నదీ, లేనిదన్న విషయాన్ని పాఠశాల సీసీ టీవీ పుటేజీలను పరిశీలించారు. ఈ పుటేజీల్లో ఆమె హాజరుకాని విషయాన్ని గుర్తించారు. రోజువారీ మెనూ వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థులకు అందించే కాస్మోటిక్ బిల్లుల పంపిణీ విషయమై ఆరా తీశారు. విద్యార్థులతో పాటు సీఆర్‌టీలతో మాట్లాడగా ఆమె అందుబాటులో ఉండటం లేదని, ప్రార్థనా సమయానికి రావడం లేదని పేర్కొన్నారు. విచారణలో గుర్తించిన విషయాలపై తదుపరి చర్యల నిమిత్తం డీఈవో కృష్ణారెడ్డికి నివేదిక అందించనున్నట్లు ఎంఈవో రాములు తెలిపారు.

ఆదివారం పట్టణంలో బోనాల పండుగ సందర్భంగా చికెన్ అందుబాటులో ఉండకపోవడంతో విద్యార్థులకు వడ్డించలేదని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చేర్యాలకు వస్తుండటంతో అనారోగ్యానికి గురై హాజరు కాలేదని మరోసారి ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోవని ఆమె ఎంఈవో రాములకు వివరణ ఇచ్చారు. విచారణలో గుర్తించిన అంశాలతో నివేదిక రూపొందించి ఆయన డీఈవోకు అందించారు. ఈ క్రమంలో డీఈవో కృష్ణారెడ్డి ఎటువంటి చర్యలు తీసుకుంటారోనని సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

ఈజీఎస్ పనుల
అభియోగాలపై విచారణ

మద్దూరు: మండలంలో పదోవిడత నిర్వహించిన సామాజిక తనిఖీలో ఈజీఎస్ సిబ్బందిపై వచ్చిన అభియోగాలపై సోమవారం ఏపీడీ స్వామి వ్యక్తిగత విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో నిర్వహించిన ఉపాధిహామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించామన్నారు. సోషల్ ఆడిట్‌లో ఎఫ్‌ఏలు, టీఏలు అవకతవకలకు పాల్పడినట్లుఅభియోగాలున్నాయన్నారు. వచ్చిన అభియోగాలపై వ్యక్తిగత విచారణ చేపట్టిపై అధికారులకు నివేధిక అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కల సంరక్షణకై హరితసైనికులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. రెండున్నర కిలోమీటర్లకు ఒకరి చొప్పున హరితసైనికున్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీరికి సైకిల్‌తో పాటు డ్రెస్ అందిస్తున్నట్లు తెలిపారు. నెలలో 25 రోజుల పనిదినాలు కల్పిస్తూ నెలకు రూ.12 వేల వేతనం చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీ గణేష్‌తో పాటు టీఏలు, ఎఫ్‌ఏలు ఉన్నారు.



విచారణ చేపడుతున్న స్వామి

గుంతలు మూయరే

- జనవాసాల్లో నోరు తెరిచిన బోర్లు
- మృత్యు కుహరాల్లా మారిన వైనం
- ప్రమాదం పొంచి ఉన్నా అదే తీరు
- ఘటనలు జరిగినప్పుడే అప్రమత్తత
- ఆ తర్వాత షరామామూలే



సిద్దిపేట మండలంలోని నారాయణరావుపేట జడ్పీహెచ్‌ఎస్‌లో తెరిచి ఉన్న బోరుపైపు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్ది పేట : నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో బోరుబావులను తవ్విన దాఖలాలు అనేకం. అనుమతులు లేకుండానే ఎక్కడపడితే అక్కడ బోర్లు వేస్తుండటంతో భూగర్భజలాలు అడుగంటడం ఒక సమస్య. అయితే నీరు పడకపోతే అలాగే వదిలేయడంతో అవి ప్రమాదకరంగా మారుతున్నాయి. పొలాల వద్ద ఓ బోరుకు మరో బోరుకు 250 మీటర్ల దూరం ఉండాలి. కానీ ఈ నిబంధనలేవి పట్టించుకోకుండా ఇష్టానుసారంగా బోర్లు వేస్తున్న పరిస్థితి జిల్లాలో నెలకొంది. వాల్టా చట్టం ప్రకారం సూచిస్తున్న నిబంధనలను పూర్తిగా అతిక్రమిస్తున్నారు. అంతేగాకుండా జనవాసాల్లో, రహదారుల పక్కన కూడా బోర్లను ఇష్టారాజ్యంగా వేస్తున్నారు. ఇలాంటి వాటి వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయి. పలుచోట్ల సంభవించిన ఘటనలకు జనవాసాల్లో ఉన్న బోర్లే కారణమయ్యాయి.

నిబంధనలు బుట్టదాఖలే

2002లో అమల్లోకి వచ్చిన వాల్టా చట్టం ప్రకారం బోరు, బావి తవ్వాలంటే తహసీల్దార్ అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి. భూగర్భ శాస్త్రవేత్తలు పరీక్ష చేసి నీరు సమృద్ధిగా ఉండి, ఇతర బోర్లకు 250 నుంచి 300 మీటర్ల దూరంలో బోరు వేసే ప్రదేశం ఉంటేనే భూగర్భశాఖ నుంచి అనుమతి ఇస్తారు. నిబంధనల ప్రకారం లేకుంటే ఆ శాఖ నుంచి ధ్రువీకరణ పత్రం ఇవ్వరు. ఈ పత్రం ఉంటేనే తహసీల్దార్ నుంచి అనుమతి లభిస్తుంది. ఇకవేళ అన్నీ సక్రమంగా ఉండి అనుమతి వచ్చినా సుప్రీంకోర్టు మరికొన్ని ఆంక్షలు పెట్టింది. గ్రామాల్లో సర్పంచ్, పట్టణాల్లో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ఈ తవ్వకాలు చేపట్టాలని సూచించింది. తవ్వకాలు జరిగే చోట సూచిక బోర్డులు పెట్టాలనే నిబంధన కూడా ఉంది. ఒకవేళ నీరు పడకపోతే వెంటనే ఆ బోరు బావిలో రాళ్లు, మట్టి నింపి బంక మన్ను వేసి పూడ్చివేయాలి. నీటి ఊటను గుర్తించి నీరు మోటారు బిగించడం ఆలస్యమైతే బోరుబావి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని పలు సూచనలు చేసింది.

అయితే జిల్లాలో పరిస్థితి ఇందుకు విరుద్ధంగా కనిపిస్తోంది. బోర్లలో నీళ్లు పడకుంటే వాటిని మూసివేయాల్సి ఉండగా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఘటనలు జరిగినపుడే చైతన్యాన్ని తెచ్చుకొని ఒకటి రెండు రోజులు మాత్రమే చర్యలు తీసుకొని ఆ తర్వాత పట్టించుకోవడం లేదు. ఫలితంగా ప్రమాదకరమైన బోరు బావులు మృత్యుకుహరాల్లా నోరు తెరిచి భయపెట్టిస్తున్నాయి.



వర్గల్ మండల కేంద్రంలో రహదారి పక్కన తెరిచి ఉన్న బోరు



చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు శివారులో తెరిచిఉన్న బోరు



బెజ్జంకి మండలం దాచారంలో చెట్లతో కప్పి వదిలేసిన వైనం

ప్రజ్ఞాపూర్ ఏపీజీవీబీ ఎదుట రైతుల ధర్నా

- రైతుల ధర్నాకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ
- జిల్లా వ్యవసాయాధికారి హామీతో ధర్నా విరమించిన రైతులు



బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న రైతులు, వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్‌అర్బన్: గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు ఎదుట జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన దాదాపు వందమందికి పైగా రైతులు సోమవారం ధర్నా చేపట్టారు. 2014-15లో రాష్ట్రప్రభుత్వం రీషెడ్యూల్ చేసిన రుణాలకు సంబంధించిన తాకీదు (నోటీసు)లు బ్యాంకు అధికారులు రైతులకు అందించడంపై ధర్నాకు దిగారు. రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం రుణమాఫీలో భాగంగా తమ రుణాలకు రీషెడ్యూల్ చేసినా బ్యాంకులనుంచి నోటీసులు ఇవ్వడంపై మండిపడ్డారు. బ్యాంకు అధికారులు తమ రుణాలకు వడ్డీతో కలపి నోటీసులు అందించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ధర్నాకు తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కొప్పెర భానుప్రకాశ్‌రావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భట్టు దయానందరెడ్డి, నాయకులు చారీ, రఘుపతి రెడ్డి, మథీన్, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, హనుమంతరెడ్డి సంఘీభావం తెలిపారు. రైతులు ధర్నా చేపట్టిన విషయం తెలుసుకున్న గజ్వేల్ ఎస్‌ఐలు కమలాకర్, ప్రసాద్ ఘటనా స్థలానికి చేరుకుని రైతులను ఒప్పించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ తమకు స్పష్టమైన హామీ వచ్చే వరకు బ్యాంకు ఎదుట నుంచి కదిలే సమస్యే లేదని రైతులు భీష్మించుకూర్చున్నారు. ఈ క్రమంలో ఎస్‌ఐ కమలాకర్ జిల్లా వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్‌తో ఫోన్లో మాటా్లడారు. 15 రోజుల్లో రీషెడ్యూల్ చేసిన రుణాలను వడ్డీతో సహా ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.

సినిమాలు

సిద్దిపేట

బాలాజీ	లై
సీతారామాంజనేయ	ఫిదా
శ్రీనివాస	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

దుబ్బాక

శ్రీనివాస	జయ జానకి నాయక

చేర్యాల

బాలాజీ	లై



హరితహారాన్ని ఉద్యమంలా చేపట్టాలి

• ఏపీడీ ప్రభాకర్

తొగుట: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని ఏపీడీ ప్రభాకర్ సూచించారు. తొగుట మండలం జప్తిలింగారెడ్డిపల్లిలో సోమవారం నిర్వహించిన హరితహారంలో ఆయన మొక్కలను నాటి మాట్లాడారు. హరితహారంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన అధికారులను హెచ్చరించారు. ప్రతి గ్రామంలో 40 వేల మొక్కలు నాటడమే తమ లక్ష్యమన్నారు. ప్రభుత్వ ఆశయం నెరవేర్చే దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ రేణుక, మార్కెట్ కమిటీ చైర్మన్ కనకయ్య, ఎంపీడీవో రాజిరెడ్డి, తహసీల్దారు శ్రీనివాసరావు, సర్పంచ్ పుష్పలత, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, ఏపీవో కిషన్‌రాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ట్రీగార్డును ఏర్పాటుచేస్తున్న ఏపీడీ ప్రభాకర్

వెంకట్రావ్‌పేటలో మొక్కల పంపిణీ

సర్పంచుల ఫోరం మండల గౌరవ అధ్యక్షురాలు జీడిపల్లి అంజమ్మ వెంకట్రావ్‌పేటలో సోమవారం ఆమె ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

మొక్కలను నాటిన కమిషనర్

దుబ్బాక: దుబ్బాక నగర పంచాయతీలోని దుంపలపల్లి వార్డులో సోమవారం హరితహారంలో కమిషనర్ బోగేశ్వర్ మొక్కలను నాటారు.

'రైతు సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట'



మాట్లాడుతున్న మిరుదొడ్డి ప్రజాప్రతినిధులు

మిరుదొడ్డి: రైతు సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీటవేస్తున్నారని మిరుదొడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంటబాపురెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయానికి 24గంటల నిరంతర విద్యుత్, పంట పెట్టుబడికి రూ.4వేలను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఆయనవెంట ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఎంపీటీసీలు బైరయ్య, స్వామి, టీఆర్ఎస్ నాయకులు స్వామి, వెంకటయ్య, జ్ఞానేశ్వర్, రాములు, రాధకృష్ణ, జ్ఞానేశ్వర్, ఎల్లం, సత్తయ్య తదితరులున్నారు.

'కార్మికుల సభను జయప్రదం చేయండి'

తొగుట: భవన నిర్మాణ కార్మిక సంఘం (బీఎన్ఆర్‌కెఎస్) 14వ ఆవిర్భావ వేడుకలను 23న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు టీఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల కృష్ణగౌడ్ తెలిపారు. ఈ వేడుకలు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయనవెంట టీఎఫ్‌టీయూ నాయకులు పిట్ల నర్సింలు, స్వామి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రుబెల్లా టీకాల కార్యక్రమం

తొగుట: తొగుట సర్పంచ్ అంజమ్మ ఆధ్వర్యంలో సోమవారం వెంకట్రావ్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్యాధికారి అంకయ్య రుబెల్లా టీకాలను వేశారు. 9 నెలల చిన్నారుల నుంచి 15 ఏళ్ల పిల్లల వరకు తప్పకుండా టీకా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయుడు మధు, ఉపాధ్యాయులు జనార్ధన్ రెడ్డి, ఏఎన్ఎం స్వరూప, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ చేయాలని వినతి

చేర్యాల: పంట రుణాలు మాఫీచేసి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం సీపీఎం నాయకులు కొమురవెల్లి తహసీల్దారు శ్రీనివాస్‌రావుకు వినతిపత్రాన్ని సమర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ, రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్నామని పాలకులు గొప్పలు చెబుతున్నా ఆచరణలో విఫలమయ్యారన్నారు. ఆయనవెంట నాయకులు రమణారెడ్డి, భాస్కర్, ఇస్తారి, యాదయ్య, ఉపేం దర్ తదితరులున్నారు.

'సర్దార్ పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటుచేయాలి'

చేర్యాల: బహుజనుల అభివృద్ధికి పాటుపడిన సర్దార్ సర్వాయి పాపన్న స్మారక విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటుచేయాలని గౌడ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ముత్యం నర్సింహులు కోరారు. సోమవారం వేచరేణి, చిట్యాల గ్రామాల్లో సంఘం ఆధ్వర్యంలో పాపన్న జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమాల్లో సర్పంచ్ తాళ్లపల్లి జ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ బొడిగం మహిపాల్‌రెడ్డి, గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాచర్ల ఆంజనేయులు, నాయకులు బండి సుదర్శన్, బొడిగె నర్సింహులు, మంతపురి యాదయ్య, నర్సయ్య, జంపయ్య, బాలరాజు, రాములు, గుడాల చంద్రయ్య, తాళ్లపల్లి నారాయణ, సత్యనారాయణ, బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

• దుబ్బాక సీఐ నిరంజన్

దుబ్బాక/మిరుదొడ్డి: శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని దుబ్బాక సీఐ నిరంజన్ కోరారు. సోమవారం దుబ్బాక, మిరుదొడ్డి పోలీస్‌స్టేషన్లలో గ్రామాల్లోని యువజన సంఘాలు, యూత్ సభ్యులతో నిర్వహించిన శాంతి సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక నవరాత్రోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. వినాయక మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలన్నారు. గ్రామాల్లో డీజేలకు అనుమతి లేదని, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



దుబ్బాక స్టేషన్‌లో మాట్లాడుతున్న సీఐ నిరంజన్

'మరుగుదొడ్డిని నిర్మించుకోవాలి'

మిరుదొడ్డి: ఇంటింటికి వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని మిరుదొడ్డి ఎంపీపీ పంజాల కవిత సూచించారు. సోమవారం మిరుదొడ్డిలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలతో నిర్వహించిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, వాడకం సమీక్షలో ఆమె మాట్లాడారు. మరుగుదొడ్డిని నిర్మించుకున్న వారం, పది రోజుల్లో ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, ఏఎంసీ చైర్మన్ బాపురెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని ఆందోళన

చేర్యాల: చేర్యాల మండలం తాడూరు, చిట్యాల, దానంపల్లి, మద్దూరు మండలం అర్జునపట్ల గ్రామాలకు ఉదయం, సాయంత్రం వేళల్లో అదనపు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం తాడూరు క్రాస్ రోడ్డు వద్ద విద్యార్థులు ఆందోళన చేపట్టారు. నిత్యం వందలాది మంది విద్యార్థులు చేర్యాల, సిద్దిపేట పట్టణాలకు వెళ్తున్నా ఒకే బస్సు ఉండటంతో బస్సుకు వేలాడుతూ ప్రాణాపాయ స్థితిలో ప్రయాణం చేస్తున్నామని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కొందరు విద్యార్థులు బస్సులో ప్రయాణానికి భయపడి తాడూరు క్రాస్ రోడ్డు వరకు కాలినడకన చేరుకుని ఇతర వాహనాల్లో వెళ్తున్నారన్నారు. ఈ విషయమై ఆర్టీసీ అధికారులు స్పందించి అదనపు బస్సు ఏర్పాటుచేసి ఇక్కట్లు తీర్చాలని కోరారు.



రాస్తారోకో చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మండలంలో క్రీడాకారుల ఎంపిక

• ఎంఈవో ప్రభుదాస్ వెల్లడి

మిరుదొడ్డి: మంగళవారం మిరుదొడ్డిలో విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు ఎంఈవో ప్రభుదాస్ సోమవారం తెలిపారు. స్కూల్‌గేమ్స్ ఫేడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ ఆదేశాల మేరకు అండర్ 14, 17విభాగాల్లో బాలబాలికలకు కబడ్డీ, వాలీబాల్, ఖో, అథ్లెటిక్స్‌నందు పోటీలు నిర్వహిస్తామన్నారు. 23న బాలురకు, 24న బాలికలకు మిరుదొడ్డి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎంపికలు జరుగుతాయన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు, ప్రధానోపాధ్యాయుడి సంతకంతో బోనోఫైడ్ సర్టిఫికెట్లను వెంటతెచ్చుకోవాలని సూచించారు.

'నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలి'

దుబ్బాక: దుబ్బాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పురుగులు, తెట్టెలు వచ్చిన బియ్యాన్ని సోమవారం సివిల్ సప్లై అధికారులు గోదాంకు తరలించారు. బియ్యాన్ని సివిల్‌సప్లై డీఎం రవీందర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని ఆదేశించారు. బియ్యం పంపిణీ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్‌వో వెంకటేశం, ఎన్‌ఫోర్స్‌మెంట్ తహసీల్దారు రాజేష్‌కుమార్ ఉన్నారు.

పీడీఎస్‌యూ అధ్యక్షుడిగా అశోక్



అందె అశోక్

చేర్యాల: పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడిగా ఆకునూరు గ్రామానికి చెందిన అందె అశోక్‌ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. కిషోర్‌ను జిల్లా సహాయ కార్యదర్శిగా, వెంకట్‌ను ఉపాధ్యక్షుడిగా, నూనె జనార్ధన్‌ను జిల్లా కమిటీ సభ్యుడిగా నియమించారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

మిరుదొడ్డి: రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్నే కొనసాగించాలని టీపీయూఎస్(తపస్) జిల్లా అధ్యక్షుడు రిక్కల రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మిరుదొడ్డి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్‌తో కలిసి నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, లక్ష్మణ్, నాయకులు సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరమణ, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో క్లీన్‌అండ్‌గ్రీన్

చేర్యాల టౌన్: స్వచ్ఛ భారత్‌లో భాగంగా చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు కళాశాల ఆవరణలోని గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించి తరగతి గదులను శుభ్రంచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సర్వేశ్వర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.శ్రీధర్, అధ్యాపకులు విద్యాసాగర్, నరేందర్‌రావు, శ్యామ్‌సుందర్, రవి, స్వప్న, కవిత, ఆదిలక్ష్మి, రాజ్‌కుమార్, సిబ్బంది మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం

దుబ్బాక: ఆడపిల్లలను చదివించి, రక్షించుకోవాలని దుబ్బాక నగర పంచాయతీ కమిషనర్ బోగేశ్వర్, దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం దుబ్బాక ప్రాథమిక పాఠశాల నెంబర్(1)లోని అంగన్‌వాడీ కేంద్రంలో 'బేటీ బచావో-బేటీ పడావో' కార్యక్రమంలో వారు మాట్లాడారు.



అంగన్‌వాడీ కేంద్రంలో కమిషనర్

వేతనాల కోసం కార్మికుల ధర్నా

నంగునూరు: నంగునూరు మండలం నర్మెట సోలార్ కంపెనీ కార్మికులు వేతనాల కోసం సోమవారం ఆందోళన చేపట్టారు. కంపెనీలో 10 మంది సెక్యూరిటీ గార్డులు, 20 మంది కార్మికులు పనిచేస్తున్నారు. కానీ, మూడు నెలలుగా కంపెనీ వేతనాలు చెల్లించడంలేదని వారు తెలిపారు. తమకు జీతాలు చెల్లించకుండానే, పనిచేసే వారిని తొలగించి ఐదుగురు కొత్తవారిని నియమించుకున్నారని వివరించారు. కాగా, తమ వేతనాలు చెల్లించే వరకు కంపెనీకి తాళం వేస్తామని హెచ్చరించారు. ట్రాక్టర్లు, హైడ్రాలిక్ వాహనాలను వాడుకొని సంబంధిత కాంట్రాక్టర్ తమకు మొండి చేయి చూపాడన్నారు. తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించబోమని స్పష్టంచేశారు.

నేడు 'జాగృతి' జాబ్ మేళా

సిద్దిపేట రూరల్: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నేడు 9 గంటలకు స్థానిక శివమ్స్ గార్డెన్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జాగృతి జిల్లా అధికార ప్రతినిధి కసిరెడ్డి సురేశ్ తెలిపారు. ఈ మేళాలో సుమారు 25 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. పది, ఇంటర్, డిగ్రీ, పీజీ చదివిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రేషన్ షాపు కోసం వినతి

నంగునూరు: నంగునూరు మండలం ఆరెపల్లిలో రేషన్ షాపు లేకపోవడంతో ఇబ్బందులెదుర్కొంటున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే గ్రామంలో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని సోమవారం నంగునూరు ప్రజావాణిలో వారు విజ్ఞప్తి చేశారు. నిత్యావసర సరుకులు తెచ్చుకోవడానికి కిలోమీటరు దూరం వెళ్లాల్సి వస్తోందని వారు తెలిపారు. గ్రామంలో రెండువందల మందికి రేషన్ కార్డులున్నట్లు వారు తెలిపారు.

'పని భద్రత కల్పించాలి'

సిద్దిపేట రూరల్: భవన నిర్మాణ కార్మికులకు పని భద్రత కల్పించి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేట అర్బన్, రూరల్ తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రాలను సమర్పించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రేవంత్‌కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. వెల్ఫేర్ బోర్డులో కోట్ల రూపాయల నిధులున్నా కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో ఎం.కనకయ్య, మహేశ్, చంద్రం, పర్షరాములు, రామచంద్రం, లక్ష్మయ్య, మల్లయ్య, నర్సయ్య, రాజయ్య, చంద్రం, రాములు పాల్గొన్నారు.

టీ శాట్ ఛానల్ ప్రారంభం

సిద్దిపేట మునిసిపాలిటీ: స్థానిక గ్రంథాలయంలో సోమవారం టీ శాట్ ఛానల్‌ను మునిసిపల్ కౌన్సిలర్ ధర్మవరం స్వప్న ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఈ ఛానల్ ఉపయోగపడుతుందని కౌన్సిలర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వసుంధర, లైబ్రేరియన్ రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, కనకలక్ష్మి, రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'రైతును విస్మరిస్తున్న ప్రభుత్వం'

సిద్దిపేట కల్చరల్: రాష్ట్ర ప్రభుత్వం రైతులను విస్మరిస్తున్నదని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌వర్మ విమర్శించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, నేటికీ రైతు రుణమాఫీ చేయలేదన్నారు. రైతుల భూమి సర్వేను నిష్పక్షపాతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట వహీద్‌ఖాన్, డీసీసీ కార్యదర్శి అత్తు ఇమామ్ తదితరులున్నారు.

కేంద్రం వైఖరితో జీడీఎస్‌కు అన్యాయం

- **అర్ధనగ్న ప్రదర్శన చేసిన ఉద్యోగులు**

సిద్దిపేట రూరల్: కేంద్ర ప్రభుత్వ వైఖరితో జీడీఎస్‌లకు అన్యాయం జరుగుతున్నదని జీడీఎస్‌ల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గుండుకాడి శంకర్ అన్నారు. గ్రామీణ డాక్ సేవకులు చేస్తున్న సమ్మె పట్ల కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. సిద్దిపేటలో చేపట్టిన సమ్మెలో భాగంగా సోమవారం డాక్ సేవకులు అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. గ్రామీణ డాక్ సేవకులకు సివిల్ సర్వెంట్ హోదాను కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టులను అమలు చేయాలన్నారు. ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపాల్ బెంచ్, మద్రాస్ క్యాట్ బెంచ్ తీర్పు ప్రకారం పింఛన్ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, రంగాచారి, కే.రామచంద్రం, మనోహర్, చందర్‌రావు, నాంపల్లి, తిరుపతిరెడ్డి, మీణ, శ్రీలత, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


అర్ధ నగ్న ప్రదర్శన చేస్తున్న ఉద్యోగులు

'ఇందిరా క్రాంతి'కి ఉద్యోగ భద్రత కల్పించాలి

- **ఐకేపీ ఆఫీసు సిబ్బంది**
- **అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పణ**

సిద్దిపేట రూరల్: ఇందిరా క్రాంతి పథకంలో పని చేస్తున్న ఆఫీసు సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని మండల అకౌంటెంట్ అండ్ కంప్యూటర్ ఆపరేటర్ల ఉద్యోగుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సంఘం సభ్యులు సోమవారం సిద్దిపేటలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రాన్నిచ్చి నిరసన తెలిపారు. అక్కడి నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయంలో వినతి పత్రానిచ్చారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి మాట్లాడుతూ, కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు, అటెండర్, వాచ్‌మెన్‌లుగా పనిచేస్తున్న వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సెర్ప్ హెచ్‌ఆర్ పాలసీ వర్తింపజేయాలని, రూ.18,500, అటెండర్లకు రూ.10500 కనీస వేతనంగా ఇవ్వాలని ఆరోగ్య, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి భాస్కర్, కోశాధికారి బాలనారాయణ, సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా, వారి సమ్మెకు సెర్ప్ అనుబంధ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు, ఎల్ వన్, ఎల్ టూ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య, కోశాధికారి రమేశ్, ఎంఎస్ సీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్, కార్యదర్శి వైకుంఠం, వేణు తదితరులు మద్దతు తెలిపారు.


అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రమిస్తున్న సిబ్బంది

ఆర్టీసీ డిపో మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి

- **డీఆర్వోకు వినతి పత్రం సమర్పించిన ఎస్ఎఫ్ఐ నాయకులు**

సిద్దిపేట అర్బన్: సమయానుకూలంగా బస్సులు నడపకుండా విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులకు కారణమవుతున్న దుబ్బాక బస్ డిపో మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం డీఆర్వోకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తాటికొండ రవి మాట్లాడుతూ, సమయానుకూలంగా బస్సులు నడపకపోవడమే కాకుండా తమ సమస్యపై నిలదీసిన విద్యార్థులను "మీరేం చేస్తారో చేస్కోండి"ని మేనేజర్ బెదిరింపులకు దిగుతున్నాడని ఆరోపించారు. అధికారులు స్పందించి డిపో మేనేజర్‌పై చర్యలు తీసుకొని, విద్యార్థులెదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆయనవెంట జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ. సాదిక్, ప్రశాంత్, భగత్, రాజు తదితరులున్నారు.

సమయానికి బస్సులు నడపాలని పీడీఎస్‌యూ ధర్నా

సిద్దిపేట అర్బన్: సమయానుగుణంగా ఆర్టీసీ బస్సులను నడిపి విద్యార్థులను సకాలంలో విద్యాసంస్థలకు చేర్చాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం ఆర్టీసీ డీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఆర్టీసీ డీఎంకు వినతిపత్రాన్ని సమర్పించారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంబే అశోక్, ఎస్‌వీ.శ్రీకాంత్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు మండల, జిల్లా కేంద్రాల్లోని విద్యాసంస్థలకు వెళ్లే సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పవన్, కిశోర్, వెంకట్, మధు, జనార్దన్, తిరు పతి, మహేందర్, శ్రీకాంత్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ లెర్నింగ్ ద్వారా శిక్షణ

సిద్దిపేట కల్చరల్: నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు ఈ లెర్నింగ్ ద్వారా జిల్లాలోని వివిధ శాఖల అధికారులకు, ఉద్యోగులకు నేటి నుంచి 3 రోజుల పాటు 15 అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఓం ప్రకాష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 10 గంటలకు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి.వెంకట్రామా రెడ్డి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణలో 350 మంది అధికారులు, ఉద్యోగులు హాజరవుతారని ఆయన తెలిపారు.

నేడు, రేపు ఉచిత వైద్య శిబిరం

- **వైద్య పరీక్షలు నిర్వహించనున్న పిల్లల డాక్టర్ ప్రసూనరెడ్డి**

సిద్దిపేట రూరల్: స్థానిక నిరామయ పిల్లల ఆసుపత్రిలో నేడు, రేపు ఉదయం 9 గంటలకు పిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ ప్రసూనరెడ్డి వైద్య పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. వివరాలకు 7569548359 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటోగ్రాఫర్‌కు సన్మానం

సిద్దిపేట కల్చరల్: తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2016-2017 సంవత్సరానికి గానూ కన్సోలేషన్ బహుమతికి సిద్దిపేట జిల్లా ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ బి.బాబురావు ఎంపికయ్యారు. ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని ఫో టోగ్రఫీలో నైపుణ్యాన్ని ప్రదర్శించినందు కుగాను ఈ బహుమతిని ఆయన హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఈ నెల 23న అందుకోనున్నారు. శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి, ఐ అండ్ పీఆర్ కమిషనర్ నవీన్‌మిట్టల్, ఐజేయూ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ బహుమతిని అందజేయనున్నారు.


కన్సోలేషన్ బహుమతికి ఎంపికైన ఫొటో

సిద్దిపేట ఫొటో గ్రాఫర్లకు సన్మానం

సిద్దిపేట టౌన్: ఫొటోగ్రాఫర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిద్దిపేట ఫొటోగ్రాఫర్లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ ప్రతినిధులు ప్రభు, శేఖర్, లయన్స్ క్లబ్ సిద్దిపేట ప్రెసిడెంట్ ఈశ్వరయ్య, రాంచంద్రం, భగవాన్‌దాస్, శేఖర్, సుభాష్ పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

సిద్దిపేట మున్సిపాలిటీ: కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాయిని నరోత్తంరెడ్డి మహిళా మోర్చా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమా వేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ నుంచి లబ్ధి పొందేలా ప్రతి మహిళా మోర్చా కార్యకర్త తయారుకావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలిగా తోకల ఉమారాణి, ప్రధాన కార్యదర్శిగా అనురాధ, కోశాధికారిగా కావేరి, ఉపాధ్యక్షురాలిగా సత్యవతి, కనకమ్మ, కార్యదర్శులుగా శివమ్మ, కమల తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం పట్టణంలోని పలువురు మహిళలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, శశిధర్, బాలేష్‌గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శులు సుధారెడ్డి, తిరుమ ల, అధికార ప్రతినిధి జయలక్ష్మి, స్వప్న, విజయలక్ష్మి, సరోజ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నరోత్తంరెడ్డి

'ఎమ్మెల్సీ ఫారూఖ్‌ను విమర్శించడం సిగ్గుచేటు'

సిద్దిపేట కల్చరల్: మెడికల్ కళాశాలపై రాద్ధాంతం చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలను జీర్ణించుకోలేకే కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీని విమర్శించడం సిగ్గుచేటని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేలమల్లి సికిందర్ అన్నారు. సోమవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ, సిద్దిపేటకు మెడికల్ కళాశాల రావడంతోనే సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఈర్ష్యతో దీక్షల పేరిట నాటకమాడుతున్నారని ఆరోపించారు. సిద్దిపేట కాంగ్రెస్ నాయకులకు సిద్దిపేట అభివృద్ధి చెందడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. ఆయనవెంట పట్టణ టీఆర్ఎస్ మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ ఆసీఫ్, నాయకులు బుచ్చన్న, మహమ్మద్ మన్సూర్, రియాజ్ బేగ్ తదితరులున్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హరితహారం

సిద్దిపేట రూరల్: సోమవారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేచర్ క్లబ్ ఆధ్వర్యంలో సిద్దిపేట రేంజ్ ఫారెస్ట్ అధికారి శ్యాంసుందర్‌రావు మొక్కలను నాటారు. ఒక్కో విద్యార్థి ఒక్కో మొక్క నాటి సంరక్షించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ ప్రవీణ్, అధ్యాపకులు అయోధ్యారెడ్డి, రమేశ్‌బాబు, రూప, శ్రీశైలం, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, విశ్వనాథం, పీపరీశ్ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

నంగునూరు: పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం బద్దిపడగలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను బీజేవైఎమ్ రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌గౌడ్ ప్రారంభించారు. పోటీల్లో పోతారం టీం ప్రథమ స్థానంలో, కోహెడ టీం రన్నర్‌గా నిలవగా, భరత్‌గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరోత్తం, బీజేవైఎమ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి
◆ ప్రకటనలు ఇచ్చేందుకు.. 9985410904, 7386571292
◆ దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 9985447079
◆ మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9985410682

విద్యార్థులకు తట్టు నివారణ టీకాలు


విద్యార్థినికి టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

హుస్నాబాద్ రూరల్: మండలంలోని తోటపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు సోమవారం టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లోకిని యాదగిరి మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల వయస్సున్న పిల్లలందరికీ ఈ టీకాను తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంపై ఇంటింటికీ వెళ్లి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆరోగ్య కార్యకర్తలకు యాదగిరి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తాడ నారాయణరెడ్డి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పొట్లపల్లి రాజేశ్వరాలయంలో భక్తుల సందడి

హుస్నాబాద్‌రూరల్: శ్రావణ మాసం చివరి రోజు సోమవారం కావడం, సూర్యగ్రహణం ఉండడంతో పొట్లపల్లిలోని స్వయంభూ రాజేశ్వరస్వామిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. దీంతో ఆలయం శివనామ స్మరణతో మార్మోగింది. శ్రావణ మాసంలో శివనామ స్మరణం చేసిన వారికి సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయన్న నమ్మకంతో ఈ మాసం చివరి రోజు సోమవారం పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి రావడంతో సందడిగా మారింది. హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్‌జీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


రాజేశ్వరస్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు

సెలవుపై వెళ్లిన మద్దూరు ఎంపీడీవో

మద్దూరు: మద్దూరు ఎంపీడీవో రమేశ్ సెలవుపై వెళ్లినట్లు ఆ కార్యాలయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ నెల 18న మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశాన్ని సీపీఎం పార్టీ కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో సభ అర్ధాంతరంగా ముగిసింది. అనుమతులు లేకుండా సభలోకి సీపీఎం నాయకులు రావడం, సమావేశానికి అంతరాయం కలిగించడంపై ఉపాధ్యక్షుడి ఆధ్వర్యంలో ఎంపీటీసీలు, సర్పంచులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా.. సభకు అంతరాయం కల్గించినవారిపై ఫిర్యాదు చేయడంలో ఎంపీడీవో నిర్లక్ష్యంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో తీవ్ర మనస్థాపం చెందిన రమేశ్ సెలవుపై వెళ్లినట్లు సమాచారం.

మండల స్థాయి క్రీడాకారుల ఎంపికకు పోటీలు

కోహెడ: మండల స్థాయి క్రీడాకారులను ఎంపిక చేసేందుకు కోహెడ ఉన్నత పాఠశాలలో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల క్రీడా సమాఖ్య అధ్యక్షుడు ఎ.సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి ఎస్.సారయ్య తెలిపారు. అండర్ 14, 17 విభాగాల్లో బాలబాలికలకు 22న ఖోఖో, 23న కబడ్డీ, 24 అథ్లెటిక్, వాలీబాల్ పోటీలు ఉంటాయన్నారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను ఈ నెల 27, 28, 29 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామని వారు పేర్కొన్నారు.

'మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలి'

మద్దూరు: మరుగుదొడ్ల నిర్మాణాలు ఈ నెలాఖరులోగా పూర్తయ్యేలా గ్రామైక్య సంఘం అధ్యక్షుడు, వీవోలు, ఐకేపీ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని హుస్నాబాద్ ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ సూచించారు. సోమవారం మండల జాగృతి కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు తేజస్విని అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్మాణాలు పూర్తిచేసుకున్న వాటికి బిల్లులు చెల్లిస్తామన్నారు. ప్రతి మహిళ ఇంటికి 5 మొక్కలు నాటాలన్నారు.

గ్రామాల్లో హరితహారాన్ని విజయవంతం చేయాలి

- హరితహారంలో హుస్నాబాద్‌ను నంబర్ వన్‌గా నిలపాలి
- మండలాల్లో నిర్దేశించిన లక్ష్యాన్ని అధికారులు పూర్తిచేయాలి
- జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి

హుస్నాబాద్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని గ్రామగ్రామాన సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామైక్య సంఘాల మహిళలు విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి కోరారు. సోమవారం హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్, పొట్లపల్లి గ్రామాల్లో మూడో విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా జడ్పీ వైస్ చైర్మన్‌తో పాటు ఎంపీపీ భూక్య మంగ మొక్కలను నాటారు. అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ హరితహారంలో సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్‌ను నంబరు వన్‌గా నిలిపేందుకు సమష్టిగా కృషి చేయాలన్నారు. హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని రాజారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొత్త అశోక్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ చుక్క శ్రీనివాస్, ఎంపీటీసీ గడ్డం మల్లవ్వ, మల్లయ్య, ఏపీవో వేణుమాధవ్, ఐకేపీ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


మొక్కను నాటుతున్న జడ్పీ వైస్ చైర్మన్, ఎంపీపీ, అధికారులు

కూటిగల్ చెరువు నీటి దోపిడీని అరికట్టాలి

- చేపల చెరువులకు తరలిస్తున్న ప్రైవేటు వ్యక్తులు
- బీజేపీ మండల నాయకుల ఆరోపణ
- చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరిక

మద్దూరు: రైతుల సంక్షేమం కోసం మిషన్‌కాకతీయ పథకం కింద చెరువుల పునరుద్ధరణతో పెరిగిన నీటి నిల్వలను ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా చేపల చెరువులకు మళ్లించి రైతుల ఆశలను ఆవిరి చేస్తున్నారని, నీటి దోపిడీని వెంటనే అరికట్టాలని బీజేపీ మండల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మద్దూరు మండలంలోని కూటిగల్ చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్రి రాజిరెడ్డి మాట్లాడుతూ మిషన్ కాకతీయలో కోట్లాది రూపాయలతో పునరుద్ధరించిన చెరువులు వర్షపు నీటితో నిండాయని, దీంతో రైతుల బోరుబావుల్లోకి భూగర్భజలాలు పెరిగాయన్నారు. ఈ క్రమంలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కూటిగల్ నల్లచెరువు పక్కనే చేపల చెరువును ఏర్పాటుచేసి నీటి దోపిడీకి పాల్పడుతున్నా సంబంధిత అధికారులు నోరుమెదపకపోవడం ఏమిటని ఆయన మండిపడ్డారు. సదరు వ్యక్తులపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని రాజిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చిరెడ్డి, లక్ష్మణ్‌నాయక్, బిక్షపతినాయక్, రాందాసు, భూపతిరెడ్డి, యాదగిరి, వీరన్న, భూపాల్, శివ, కనకరాజు ఉన్నారు.


చేపల చెరువును పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

'మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలి'

హుస్నాబాద్‌టౌన్: వినాయకచవితి సందర్భంగా మండపాల్లో మట్టి విగ్రహాలనే నెలకొల్పాలని హుస్నాబాద్ ఆర్డీవో శంకర్‌కుమార్ కోరారు. సోమవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్డీవోకు మట్టి గణపతి విగ్రహాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంకల్ప స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వలస సుభాష్, ఆర్ఐ రత్నాకర్‌రెడ్డి, నాయకులు రాజు, రాజ్‌కుమార్, రాజయ్య ఉన్నారు.

పోస్టుమాస్టర్ల ధర్నా

హుస్నాబాద్‌టౌన్: పట్టణంలోని తపాల కార్యాలయం ఎదుట సోమవారం సబ్ డివిజన్ పరిధిలోని పోస్టుమాస్టర్లు ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టును అమలు చేయాలన్నారు. టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను ఇబ్బంది పెట్టడం, వేధించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టుమాస్టర్లు రవీందర్, శ్రీనివాస్, సుధాకర్, భవాని, శ్రీశైలం, స్రవంతి, రజిత, హారిక, మౌనిక, శిరిష, వీణ తదితరులున్నారు.

విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సిన్

కోహెడ/అక్కన్నపేట: కోహడ మండలం మైసంపల్లి, శ్రీరాములపల్లి, తీగలకుంటపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో, అక్కన్నపేట మండలం గౌరవెల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పొన్నా శంకర్, బాల్‌రాజ్, వైద్య సిబ్బంది యాద, జ్యోతిలక్ష్మి, స్వరూప, హెచ్ఎం, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


తీగలకుంటపల్లిలో వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

కోహెడ: మండల విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తిప్పారపు శ్రీకాంత్ నేతృత్వంలో ఈ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం కోహెడలో సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి రూ.200 కోట్ల నిధులు మంజూరు చేసిందని, అర్హులైనవారు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఈ సమావేశంలో తీర్మానించారు. నూతన కమిటీలో మండల గౌరవ అధ్యక్షుడిగా నారోజు కోటేశ్వరచారి, మండల అధ్యక్షుడిగా ఉల్లెంగుల లింగాచారి, ప్రధాన కార్యదర్శిగా రేవోజు సదానందం, కోశాధికారిగా తూమోజు జగదీశ్వరచారిలను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ నాగరాజు, శ్రీరాం భూమయ్య, రేవోజు రాజమౌళి, మహేందర్, శివప్రసాద్, శంకర్ తదితరులు హాజరయ్యారు.


సమావేశానికి హాజరైన విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

'భవన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'

- సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా
- తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

బెజ్జంకి: భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించి, పని భద్రత కల్పించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మండల భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భవన కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెల్ఫేర్ బోర్డులో షరతులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, షరతులు లేకుండా కార్మికులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. స్థానికంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల్లోనూ ఇక్కడి కార్మికులకే ఉపాధి కల్పించాలని, వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బోనగిరి అంతయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి బోనగిరి లింగం, లింగయ్య, రవి, ఎల్లయ్య, పర్శరాములు, లక్ష్మయ్య, రాజయ్య, బాలయ్య, శంకర్ పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రాన్నిస్తున్న కార్మికులు

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్	ఫిదా
యాదగిరి	నేనే రాజు నేనే మంత్రి
	తూఫాన్
వెంకటేశ్వర	జయ జానకి నాయక

రంగనాయకుడి ఆలయం వద్ద 'హరితహారం'



మొక్కను నాటుతున్న ఇందిర క్రాంతిపథం సిబ్బంది

మర్కుక్: మండల కేంద్రంలోని శ్రీరంగనాయకస్వామి ఆలయ పరిసరాల్లో ఐకేపీ సిబ్బంది సోమవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీసీలు రమేశ్, హరిచందర్, కవిత, వీవో అధ్యక్షురాలు కృష్ణలీల, విమల, వీవోఏలు కవిత, కావ్య పాల్గొన్నారు.

మర్కుక్, పాములపర్తి గ్రామాల్లో

మర్కుక్ మండలం మర్కుక్, పాములపర్తి గ్రామాల్లో ఆదివారం ఇంటింటికీ పంపిణీ చేసిన మొక్కలను గ్రామస్తులందరూ తమ ఇళ్ల వద్ద నాటుతున్నారు. గ్రామ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది సోమవారం ఆయా గ్రామాల్లో పర్యటించి స్థానికులచే మొక్కలు నాటించారు.

విశ్వబ్రాహ్మణ సంఘం యువజన విభాగం కార్యవర్గ ఎన్నిక

కొండపాక: మండలంలోని దుద్దెడ గ్రామంలో సోమవారం విశ్వబ్రాహ్మణ సంఘం యువజన విభాగం కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీని ఎన్నకున్నారు. అధ్యక్షుడిగా బ్రహ్మం, ఉపాధ్యక్షుడిగా పబ్బోజు స్వామి, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, సతీష్, కార్యదర్శిగా మహేశ్, కోశాధికారిగా హరీష్, సలహాదారులుగా అమర్, వినయ్, సభ్యులుగా రితేష్, నవీన్, సతీష్, నాగరాజు, శ్రీధర్ ఎన్నికయ్యారు.

డిగ్రీ సీట్ల కేటాయింపులో పొరపాట్లను సరిచేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అరవింద్

గజ్వేల్‌టౌన్: డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు పొందేందుకు దోస్త్ వెబ్‌సైట్ ద్వారా నిర్వహించిన సీట్ల కేటాయింపులో జరిగిన పొరపాట్లను సరిచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అరవింద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ ప్రవేశం కోసం ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టడంతో సీట్ల ప్రక్రియలో అవకతవకలు జరిగి, గందరగోళంగా మారిందన్నారు. విద్యార్థులు నష్టపోకుండా మరోసారి కౌన్సిలింగ్ నిర్వహించి దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీటు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మొదటి కౌన్సిలింగ్‌లో విద్యార్థులు చేరిన కళాశాల నుంచి తదుపరి కౌన్సిలింగ్‌లో వేరే కళాశాలలో మార్చుకున్నప్పటికీ పలు కాలేజీలు విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాయని, అలాంటి వాటిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అరవింద్ వెంట ఎస్ఎస్ఎఫ్ఐ నాయకులు ముజాయిద్, అజయ్ తదితరులున్నారు.

చిన్మయ మిషన్‌కు మైక్ సిస్టమ్ బహూకరణ

జగదేవ్‌పూర్: మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లో చిన్మయ మిషన్‌కు గ్రామ సర్పంచ్ కరుణాకర్ సోమవారం మైక్ సౌండ్ సిస్టమ్‌ను బహూకరించారు. రూ.25వేలు విలువ చేసే సౌండ్ సిస్టమ్‌ను చిన్మయ మిషన్ ప్రతినిధులకు అందజేశారు. యువతలో ఆధ్యాత్మికతను ప్రచారం చేస్తున్న చిన్మయ మిషన్‌కు సహకారం అందించడం తన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అమర రాము, ఆంజనేయులు, నాగరాజు, చిన్మయ మిషన్ ప్రతినిధులు కందుల బాల్‌రాజు, హరిప్రసన్నరెడ్డి, వెంకట్‌రెడ్డి, హరినాథ్‌గుప్త తదితరులున్నారు.



చిన్మయ మిషన్ ప్రతినిధులకు మైక్ సిస్టమ్‌ను అందజేసిన సర్పంచ్

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

- రాష్ట్రంలో రైతు రుణమాఫీ బోగస్
- లక్ష ఉద్యోగాల హామీ ఏమయింది?
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరోత్తమ్‌రెడ్డి

జగదేవ్‌పూర్: తెలంగాణ విమోచనా దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరోత్తమ్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జగదేవ్‌పూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధికారంలోకి రాకముందు సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుందని చెప్పారని, అధికారంలోకి వచ్చాక ఆ మాటే మరిచిపోయారని విమర్శించారు. ఎంఐఎం మద్దతు కోసమే టీఆర్ఎస్ ఇలా వ్యవహస్తుందన్నారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఇప్పటి వరకు చేయలేదని ఆరోపించారు. రుణమాఫీ పథకం ఒక బోగస్ అన్నారు. సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గమైన గజ్వేల్‌లోనే రుణమాఫీ అమలు కాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక లక్ష ఉద్యోగాలు ఇస్తామన్న కేసీఆర్ మాటలు నీటి మూటలుగా మారాయని, ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకపోవడం విచారకరమన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

మాట తప్పిన సీఎం కేసీఆర్‌ను ప్రజలే ప్రశ్నించాలని నరోత్తం అన్నారు. వచ్చే నెల 17న హైదరాబాద్‌లో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచనా దినోత్సవాన్ని నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి అధిక సంఖ్యలో ప్రజలు, బీజేపీ కార్యకర్తలు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఎల్లు రాంరెడ్డి, ఆకుల రాజయ్య, మండల నాయకులు చిన్న సత్యం, సాయిబాబా, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, బాలేశంగౌడ్, రాములు తదితరులున్నారు.

విశ్వకర్మలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

- విశ్వకర్మల సంఘం జిల్లా కన్వీనర్ నర్సింహాచారి

ములుగు: విశ్వకర్మలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని విశ్వకర్మల సంఘం జిల్లా కన్వీనర్లు డాక్టర్ నర్సింహాచారి, నాగభూషణంచారి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ములుగులో సోమవారం నిర్వహించిన విశ్వకర్మల కార్యవర్గ సమావేశానికి నర్సింహాచారి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశానికి అన్నం పెట్టేది రైతులేనని, వారికి అవసరమైన పనిముట్లను తయారు చేసేది విశ్వకర్మలేనన్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ వృత్తినే నమ్ముకుని బతుకుతున్నామని, ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయకపోవడంతో ఇంకా దీనస్థితిలోనే ఉన్నామన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విశ్వకర్మలు కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. రాజకీయంగా కూడా ఎదగాలని సూచించారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న సంఘం మండల నూతన కమిటీ

మండల నూతన కమిటీ ఎన్నిక

ములుగు మండల విశ్వకర్మ సంఘం నూతన అధ్యక్షుడిగా వీరబ్రహ్మానందం, ఉపాధ్యక్షులుగా కమ్మరి శ్రీనివాస్, కమ్మరి వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా రాళ్లబండి రమేశ్, సహాయ కార్యదర్శిగా రాళ్లబండి వెంకట్, సంయుక్త కార్యదర్శిగా పబ్బోజు శ్రీనివాస్, కోశాధికారిగా కటకం నర్సింహ, కార్యవర్గ సభ్యులుగా ఎల్లయ్య, రాజు, వీరేశం, నర్సింహ, సహదేవ్, సురేశ్ తదితరులను ఎన్నుకున్నారు.

23, 24వ తేదీల్లో క్రీడాకారుల ఎంపిక

గజ్వేల్‌అర్బన్/రాయపోల్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ దౌల్తాబాద్, రాయపోల్ మండలాల స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడల్లో పాల్గొనేందుకు ఈ నెల 23న క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు ఎంఈవో నర్సమ్మ తెలిపారు. సోమవారం దౌల్తాబాద్‌లోని మండల వనరుల కేంద్రంలో నిర్వహించిన పీఈటీల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంజేపీ గురుకుల పాఠశాలలో 23న అండర్-14, 17 విభాగాల్లో బాలికలను, 24న అండర్-14, 17 బాలుర క్రీడాకారులను ఎంపిక చేస్తామని చెప్పారు. అండర్-14లో పాల్గొనే విద్యార్థులు 2004లోపు జన్మించి 8వ తరగతి చదువుతూ ఉండాలని, అండర్- 17లో పాల్గొనే విద్యార్థులు 2001లోపు జన్మించి పదో తరగతి చదువుతున్నవారై ఉండాలన్నారు. ఈ ఎంపికలో పాల్గొనే విద్యార్థులు బోనఫైడ్, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో హాజరుకావాలని ఎంఈవో నర్సమ్మ పేర్కొన్నారు.

విద్యార్థులకు రుబెల్లా నివారణ టీకాలు

గజ్వేల్‌అర్బన్/రాయపోల్: దౌల్తాబాద్ మండలం తిర్మలాపూర్, మహ్మద్‌షాపూర్, గొడుగుపల్లి, దొమ్మాట తదితర గ్రామాల్లో విద్యార్థులకు తట్టు, రుబెల్లా నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి దుర్గాప్రసాద్, ఎంపీపీ మంగమ్మరామస్వామి, జడ్పీటీసీ వీరమణి భూపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, వైద్యాధికారి రమాదేవి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అంగన్‌వాడీలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

'డాక్' సమ్మెకు సీఐటీయూ మద్దతు

గజ్వేల్‌టౌన్: ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ పిలుపు మేరకు జీడీఎస్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. గజ్వేల్ సబ్ పోస్టాఫీస్ ఎదుట సమ్మె చేస్తున్న ఉద్యోగులకు సోమవారం సీఐటీయూ గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు చంద రాజు సంఘీభావం తెలిపారు. తపాలా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు.



జీడీఎస్ ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న సీఐటీయూ నేత చంద రాజు

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

జగదేవ్‌పూర్: మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌తోపాటు గ్రామాల్లో ఫొటోగ్రాఫర్లు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎల్లమ్మ ఆలయం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ తీసి నినాదాలు చేశారు. సర్పంచ్ కరుణాకర్ సీనియర్ ఫొటోగ్రాఫర్లు మునీర్, సత్యం, కలీం, అజీం, పోచయ్యలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు మునీర్, ఉపాధ్యక్షుడు చంద్రారెడ్డి, కార్యదర్శి అజీం, కోశాధికారి పోచయ్య, యూనియన్ సభ్యులు ఉన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఫొటోగ్రాఫర్లు

'రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి'

జగదేవ్‌పూర్: బీఎన్ఆర్కేఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్ర బిక్షపతి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 23న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీఎన్ఆర్కేఎస్ 14వ వార్షికోత్సవ మహాసభలు నిర్వహిస్తున్నామని, తెలంగాణలోని అన్ని జిల్లాల బీఎన్ఆర్కేఎస్ నాయకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిక్షపతి

విద్యార్థులకు రుబెల్లా టీకాలు

గజ్వేల్‌టౌన్: మండలంలోని జాలిగామ జడ్పీహెచ్, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు సోమవారం తట్టు, రుబెల్లా టీకాలు వేశారు. వ్యాధులపై వారికి అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది ఉమారాణి, నిరూప, సాలుబాయి, సిద్దమ్మ, చిత్ర, ఉపసర్పంచ్ శంకరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



టీకాలపై అవగాహన కరపత్రాల ఆవిష్కరణ

జనపదమే..జానపదం

శ్రమ జీవులు పనిలో అలసిపోయినప్పుడు దాన్ని మరిచిపోయేందుకు పాటను బాణీలతో కైకట్టుకొని జానపదాన్ని సృష్టించారు. అలా జనపదమే జానపదమైంది. దుక్కిదున్నినప్పుడు.. మోట కొట్టినప్పుడు.. నాట్లు వేసినప్పుడు.. పంట కోసినప్పుడు.. ఒక్కో సందర్భంలో ఒక్కో పాట పుట్టింది. పల్లకీ మోసే బోయలు ఆ బరువును మరిచిపోయేందుకు ఓహోఓహోఓం.. ఓహోఓహో.. అంటు పాడిన పాట జానపదమైంది. కొండల్లో కోనల్లో నివసించే కోయలు, గోండులు, చెంచులు రేలారే.. రేలా అన్న పదాలు పాటలుగా మారాయి. వడ్లు దంచుతున్నప్పుడు వచ్చే సుయ్..సుయ్ అనే శబ్ధం సువ్వి..సువ్వి.. సువ్వన్నాలారా అనే సువ్వి పాటగా మారింది. కాలక్రమేణ జానపదం ప్రతి విషయంలో భాగమైంది. ఉద్యమంలో గళమెత్తింది. వినోదంగా మారి ఆనందాన్నిచ్చింది. ఈ కళకు ప్రత్యేక పేరొచ్చింది. ఎల్లలు దాటింది. ప్రపంచంలోనే గుర్తింపు వచ్చింది. అయితే నేడు కళను నమ్ముకున్న కళాకారుల పరిస్థితి దారుణంగా మారింది.

- తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రధాన పాత్ర పోషించిన కళాకారులు
- ఉద్యమంలో పాల్గొన్నా కొందరికి ఉద్యోగాలు రాలేదు
- రాష్ట్రం ఆవిర్భవించాక కూడా అన్యాయమే
- జానపద దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి
- కళాకారుల విన్నపం
- నేడు ప్రపంచ జానపద కళల దినోత్సవం



హుస్నాబాద్ / సంగారెడ్డి రూరల్ : జానపదకళలు ఒకప్పుడు తెలంగాణ సంస్కృతికి నిదర్శనంగా ఉండేవి. కాలక్రమంలో వీటికి ఆదరణ తగ్గిపోయింది. దేశంలో ఏ ఉద్యమం మొదలైనా దానికి జానపద కళాకారులు తమ కళతో ప్రాణం పోసేవారు. తెలంగాణ ఉద్యమంలోనూ తమదైన శైలిలో పాటలు, నాటకాల రూపంలో పోరాటాలు చేశారు. కానీ రాష్ట్రం ఏర్పడ్డాక తమని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను కళాకారులుగా గుర్తించి ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతున్నారు.

పల్లెల్లో పుట్టిన కళ

జానపద పాట పుట్టింది పల్లెల్లో. పురుడు పోసుకుంది జనం సమస్యల్లో. జోల పాట, లాలి పాట, ఈల పాట, నారుపాట, నాట్లపాట, కన్నీరు పాట, అప్పగింతల పాట, కరువు పాటలే కాకుండా అనేక చైతన్యభరితమైన పాటలు జానపదం నుంచి వచ్చినవే. రాజుల జయించిన విజయాలు, గాథలను, స్వాతంత్ర్య సమరయోదులు, దేశ చరిత్ర, రాజకీయాలపై అనేక సందర్భాల్లో చరిత్రకనుగుణంగా కథలు, పాటల రూపంలో కళ్లకు కట్టినట్టు చూపించే నైపుణ్యత జానపద కళాకారులకు ఉంది.

తెలంగాణ సాయుధ పోరాటం నుంచి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జానపదాలు ప్రధాన భూమిక పోషించింది. నిజాం నిరంకుశ విధానాలను ఎండగడుతూ ఉద్యమ కారులు, కళాకారులు బుర్రకథలు, జానపద పాటలు, గొల్లసుద్దుల వంటి కళారూపాలతో ప్రజలను చైతన్యం రగిలించారు.. ఉద్యమం వైపు నడిపించారు. అప్పుడు ప్రజలను ఉద్యమంలో ఏకం చేసింది పాటలే. నక్సల్బరీ ఉద్యమంలో కూడా పాటనే ప్రముఖ పాత్ర పోషించిది. ఉవ్వెత్తున లేచిన తెలంగాణ మలిదశ ఉద్యమానికి పాటలు, కళారూపాలే జీవం పోశాయి. ప్రజలను కదిలించాయి. తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేశాయి.

జానపదంలో 31రకాల కళలు

జానపద కళల్లో సుమారు 31 కళలున్నాయి. సాధన శూరులు, పాండవుల వారు, భజనలు, కోలాటాలు, బాగోతాలు, జడ కోలాటం, పీరీలు, గుస్సాడీ, జింసా, మద్దెల దరువు, లంబాడి, పోతరాజులు, జమడిక, బైండ్ల, పాంబాల, డప్పు నృత్యాలు వంటి కళారూపాలున్నాయి. చిందుయక్షగానం, చిరుదలభజన, చెక్కభజన, సాధనసురులు, శారదకాళ్ల, సర్కస్ కళలతో పాటు మాష్టికళాకారులు, బహురూప కళాకారులు, బాలసంతు, భజనకీర్తనలు, ఏర్పుల, బుర్రకథలు, హరిదాసుకథలు, ఒగ్గుకథ, ఎరుకసోది, కోలాట జెడకొవ్వులు, పిట్టపంచాంగం, లంబాడి నృత్యాలు, పల్లె గాయకులు, నాటక ప్రదర్శన ఇచ్చేవారితో పాటు మరికొందరు ఈ జానపద కళాకారుల కోవకే వస్తారు.

అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు

మిద్దెరాములు, చుక్క సత్తయ్య వంటి వారు ఒగ్గు కథకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారు. తెలంగాణ ఉద్యమం చాలా మంది కళాకారులను వెలుగులోకి తెచ్చింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారులు ముఖ్యపాత్ర పోషించారు. ధూంధాం కార్యక్రమాలతో ప్రజలను ఉద్యమాల వైపు నడిపించారు. గతంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడానికి కళాకారులను వినియోగించుకునేది. ఉద్యమంలో కళాకారులను పాత్రను గుర్తించిన టీఆర్ఎస్ ప్రభుత్వం 500 మంది కళాకారులకు ఉద్యోగాలిచ్చింది. అయితే తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో చైతన్య పరిచిన అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వలేదనే విమర్శలున్నాయి. అప్పుడు ఉద్యమంలో భాగస్వాములైన అనేక మంది కళాకారులు ప్రస్తుతం ఇటు కళా ప్రదర్శనలు లేక,అటు ఉద్యోగాలు రాక కష్టతరంగా జీవనం గడుపుతున్నారు.

ఉద్యమంలో భాగమైనా ఉద్యోగాల్లేవు

తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చిన తమకు ఉద్యోగాలు రాలేదని హుస్నాబాద్‌కు చెందిన కళాకారులు తిప్పర్తి శ్రీనివాస్, గద్ద సంపత్, కొడముంజ రవీందర్ తెలిపారు. మొదట తమకు ఉద్యోగాల కోసం కాల్ లెటర్ వచ్చాయని ఆ తరువాత ఉద్యోగాలు ఇవ్వలేదని గద్ద సంపత్ తెలిపారు. తనకు కాల్ లెటర్, ఉద్యోగం కోసం అపాయిట్‌మెంట్ లెటర్ ఇచ్చి కూడ ఉద్యోగంలోకి తీసుకోలేదని తిప్పర్తి శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికైనా తమకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

వీరి డిమాండ్లు ఇవే

- కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలి. ఉచిత బస్‌పాస్‌లు ఇవ్వాలి.
- ఇళ్లు, స్థలాలు లేని వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలి.
- ప్రమాద బీమా కింద రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. హెల్త్ కార్డులు ఇవ్వాలి.
- కళాకారుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందించాలి.
- వృద్ధ కళాకారులకు రూ.3 వేల పింఛన్ ఇవ్వాలి. జీవన భృతి కల్పించాలి.
- జానపద ఆడిటోరియం నిర్మించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి.
- ప్రపంచ జానపద దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి.

జానపద కళను బతికించండి



జానపద కళలు మరుగునపడి కళాకారులు ఇబ్బందులు పడుతున్నారు. చాలామంది కూలీ పనులు చేసుకుంటూ బతుకుతున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జానపద కళాకారులను గుర్తించకుండా అప్పుడే పుట్టిన ధూంధాం కళాకారులను మాత్రమే ప్రభుత్వం కళాకారులుగా గుర్తించి ప్రోత్సాహకాలు అందించింది. తెలంగాణ రాష్ట్రం వచ్చినా జానపదకళాకారులకు అన్యాయమే జరిగింది. సీఎం కేసీఆర్ కళాకారులను గుర్తించి ప్రోత్సహించాలి. కళను బతికించాలి.

- ఎల్లయ్య, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారులు సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు



తమను ఆదుకోవాలని సంగారెడ్డి కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్‌కు వినతి పత్రం అందజేస్తున్న కళాకారులు (ఫైల్)

ఉల్లాసం ఉరకలేసింది. ఉత్సాహం ఉప్పొంగింది. క్రీడాకారుల విన్యాసాలు ఆకర్షించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మొత్తానికి వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ లెవెల్ బాల్‌గేమ్స్ ఆరంభం వేడుకలు అదిరాయి. వివిధ జిల్లాల నవోదయ విద్యార్థులు పలు క్రీడాంశాల్లో తమ సత్తాను చాటారు. క్రీడాకారుల కవాతు.. గౌరవ వందనాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథి నవోదయ విద్యాలయాల సమితి మాజీ డిప్యూటీ కమిషనర్ శఠగోపన్ ప్రసంగం అందరిలో ప్రేరణ కలిగించింది.

ఆరంభ వేడుక అదిరింది



జ్యోతిని వెలిగిస్తున్న ముఖ్యఅతిథులు

- వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో ఘనంగా ప్రారంభమైన క్లస్టర్ లెవెల్ బాల్‌గేమ్స్
- పాల్గొన్న రాష్ట్రంలోని వివిధ నవోదయ విద్యాలయాల విద్యార్థులు
- అట్టహాసంగా సాగిన క్రీడాపోటీలు
- ముఖ్య అతిథిగా హాజరైన నవోదయ విద్యాలయాల సమితి మాజీ డిప్యూటీ కమిషనర్ శఠగోపన్

వర్గల్ : స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో క్లస్టర్ లెవెల్ బాల్‌గేమ్స్ సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థుల కేరింతలు, అరుపులు, చప్పట్లు, కేకల మధ్యన విద్యాలయం ప్రాంగణం మార్మోగింది. ఉత్సాహ వాతారవణంలో నవోదయలో క్రీడోత్సవం ఆరంభమైంది. ఈ ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిథిగా నవోదయ విద్యాలయాల సమితి మాజీ డిప్యూటీ కమిషనర్ శఠగోపన్ హాజరయ్యారు. ముందుగా రాష్ట్రంలోని 9 జిల్లాల నవోదయ విద్యాలయాల నుంచి వచ్చిన క్రీడాకారులు కవాతు నిర్వహించి ముఖ్యఅతిథులకు గౌరవ వందన చేశారు. అనంతరం ముఖ్య అతిథులు క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శఠగోపన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న నవోదయ విద్యాలయాలకు కేంద్ర ప్రభుత్వం అందిచే ప్రోత్సాహకం ఎంతో బాగుందన్నారు. నవోదయ విద్యా సంస్థలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎంతో గుర్తింపు ఉందన్నారు. నవోదయాల్లో విద్యార్థుల చదువులు, క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతోనే వారు మంచి ప్రతిభావంతులు అవుతున్నారన్నారు. నవోదయ విద్యార్థుల్లో చాలామంది ఉన్నత స్థాయిల్లో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నవోదయ విద్యాలయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందన్నారు. అనంతరం వేదికపై ఆరో తరగతి విద్యార్థిని దీప్తి చేసిన భరతనాట్యం ఆకట్టుకుంది. అలాగే విద్యార్థులు బోనాల నృత్యాలు చేసి అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం ఆట స్థలంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకాలకు క్రీడా పోటీలు ప్రారంభించారు. హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర ఆటల్లో విద్యార్థులు తమ ప్రతిభ చాటారు.



హ్యాండ్‌బాల్ ఆడుతున్న విద్యార్థులు

ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ సమితి మాజీ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఎస్‌రెడ్డి, జడ్పీటీసీ అయ్యగాల్ల పోచయ్య, ఎస్ఐ శ్రీధర్, ప్రిన్సిపాల్ వెంకటరమణ, వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వర్‌రావుతో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన కోచ్‌లు పాల్గొన్నారు.



బాస్కెట్‌బాల్ ఆడుతున్న విద్యార్థులు



భరత నాట్యం చేస్తున్న విద్యార్థిని దీప్తి



గౌరవ వందనం చేస్తున్న విద్యార్థులు



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థినులు



బతుకమ్మ పాటకు నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పత్రికా పఠనంతో భాషపై పట్టు

- గీతం విశ్వవిద్యాలయం హైదరాబాద్ ప్రాంగణంలో సివిల్ సర్వీసెస్, రీసెర్చ్ ఆప్టిట్యూడ్‌పై అవగాహన
- ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు డాక్టర్ బి.ప్రసాదరావు



మాట్లాడుతున్న ప్రసాదరావు

పటాన్‌చెరు రూరల్ : పత్రికా పఠనం వల్ల భాషపై పట్టు సాధించవచ్చని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు డాక్టర్ బి.ప్రసాదరావు అన్నారు. గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలో సివిల్ సర్వీసెస్, రీసెర్చ్ ఆప్టిట్యూడ్ అనే అంశంపై సోమవారం ఆయన ప్రసగించారు. విద్యార్థులు రోజూ పత్రికా పఠనం చేయాలని, అదే ప్రగతికి సోపానంగా మారుతుందని పేర్కొన్నారు. ఆసక్తిని బట్టి తెలుగు లేదా ఇంగ్లిష్ పేపర్లు చదవాలని సూచిచారు. ఇది భావ వ్యక్తీకరణకు తోడ్పడుతుందన్నారు. సామాజిక, వర్తమాన అంశాలపై అవగాహన పెంపొందుతుందన్నారు. సంపాదకీయాలను (ఎడిటోరియల్స్) చదవడం వల్ల లోతైన విశ్లేషణతో పాటు ఆయా అంశాలపై సంపూర్ణ అవగాహన ఏర్పడుతుందని చెప్పారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాయాలని చాలామంది విద్యార్థులు ఉత్సుకతతో ఉంటారని, అందుకు ప్రణాళికతో చదవాలని సూచించారు. పోటీపరీక్షలకు విద్యా పరిశోధన, శిక్షణ జాతీయ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) 8 నుంచి 12వ వరకు పుస్తకాలను చదివితే ప్రయోజనం ఉంటుందన్నారు. సివిల్ సర్వీస్‌లో ఉద్యోగం పొందడం వల్ల సమాజ సేవ చేసే అవకాశంతో పాటు గౌరవ మర్యాదలు లభిస్తాయని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు దేహదారుఢ్యాన్ని పెంపొందించుకోవడానికి కూడా కొంత సమయం వెచ్చించాలని సూచించారు. పరిశోధనపై ఆసక్తి ఉన్న విద్యార్థులు కొంత సమయం దానికి కేటాయించాలని, అభిరుచితో పరిశోధిస్తే మంచి ఫలితాలను సాధించవచ్చన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోయినప్పుడు తన వృత్తి జీవితంలో అత్యంత క్లిష్ట పరిస్థితులను చవిచూశానని ఆయన చెప్పారు. అప్పటి ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షురాలు, ఆరేడుగురు ముఖ్యమంత్రులు వైఎస్‌కు నివాళులు అర్పించడానికి వచ్చారని, అదేరోజు జంటనగరాలలో వినాయ నిమజ్జనం ఉండడంతో చాలా ఆందోళనకు గురికావాల్సి వచ్చిందని గుర్తు చేసుకున్నారు. సమన్వయంతో పనిచేయడం ద్వారా అంతా ప్రశాంతంగా ముగిసిపోయేట్టు చూశామని వివరించారు. నిబద్ధతతో పనిచేసిన అధికారుల వల్లే అది సాధ్యపడిందన్నారు. అంతకుముందు గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం హాస్టల్స్ చీఫ్ వార్డెన్ ఆయనను సత్కరించారు.



ప్రసాదరావుకు ఆహ్వానం పలుకుతున్న గీతం విద్యార్థిని

India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
